www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 331 ISSUE : 331 | సోమవారం, 27 ఏప్రిల్, 2026 MONDAY, APRIL 27, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదు

- ట్రంప్‌పై జరిగిన దాడిని ప్రధాని మోదీ సహా వివిధ దేశాల నేతలు ఖండన

2 లో..




# కాల్పుల కలకలం


## డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం!

### వాషింగ్టన్‌లోని హిల్టన్ హోటల్లోని వైట్‌హౌస్ కరస్పాండెంట్ల విందులో ఘటన

- కార్యక్రమంలో ట్రంప్, మెలానియా, వాన్స్, ఉషా, హెగ్సెత్, రూబియో తదితరులు
- హాల్‌లో 2500 మందికిపైగా అతిథులు
- హోటల్లోకి వెళ్లేందుకు యత్నించిన దుండగుడు
- భద్రతా చెక్ పాయింట్ వద్ద కాల్పులు
- వెంటనే ట్రంప్‌ను, వాన్స్ దంపతులను సురక్షిత ప్రాంతానికి తరలించిన అధికారులు
- ఎదురు కాల్పులు జరిపి, నిందితుడ్ని అదుపులోకి తీసుకున్న సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు
- కాలిఫోర్నియాకు చెందిన థామ్‌సగా గుర్తింపు
- నేనూ అదే హోటల్లో ఉన్నా: కేఏ పాల్







వాషింగ్టన్, ఏప్రిల్ 26: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాల్గొన్న వైట్‌హౌస్ కరస్పాండెంట్ల విందులో కాల్పులు కలకలం సృష్టించాయి. వాషింగ్టన్‌లో శ్వేతసౌధం సమీపంలోని హిల్టన్ హోటల్‌లో ఏటా ఈ విందు ఏర్పాటు చేస్తారు. శనివారం రాత్రి జరిగిన విందుకు అధ్యక్షుడు ట్రంప్, ప్రథమ మహిళ మెలానియా, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఆయన సతీమణి ఉషా వాన్స్ సహా పలువురు నేతలు, జర్నలిస్టులు, ప్రముఖులు దాదాపు 2500 మంది హాజరయ్యారు. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 8.30 గంటల సమయంలో అందరూ విందు ఆరగించేందుకు సిద్ధమవుతుండగా.. ఒక్కసారిగా కాల్పుల శబ్దం వినిపించింది. ఆ సమయంలో వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జియాంగ్‌తో ట్రంప్ మాట్లాడుతున్నారు. వెంటనే అప్రమత్తమైన సీక్రెట్ సర్వీసెస్ ఏజెంట్లు, ఇతర భద్రతా సిబ్బంది విందు జరుగుతున్న హాల్‌లోకి ప్రవేశించి ట్రంప్, మెలానియా, వాన్స్, ఉషా వాన్స్, రక్షణశాఖ మంత్రి పీట్ హెగ్సెత్, విదేశాంగ శాఖ మంత్రి మార్కో రుబియోలను అక్కడి నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించారు. కాల్పుల శబ్దం వినిపించడం, భద్రతాధికారులు రావడంతో వందలాది మంది అతిథులు హాహాకారాలు చేస్తూ పరుగులు పెట్టారు. చాలా మంది ప్రాణభయంతో డిన్నర్ టేబుళ్ల కింద దాక్కున్నారు. ఐదు నుంచి ఎనిమిది రౌండ్ల కాల్పుల శబ్దాలు వినిపించినట్లు విందులో పాల్గొన్నవారు తెలిపారు. కాగా, మిగతా 2లో..



## జనగణనలో అందరూ పాల్గొనాలి: గవర్నర్



## ప్రజావాణి విస్తరణ

- తొలుత రెవెన్యూ డివిజన్ స్థాయిలో.. ఫిర్యాదులను వేగంగా పరిష్కరించడమే లక్ష్యం
- ప్రతీ అర్జీ, ఫిర్యాదు నమోదు చేయాలి
- నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించాలి
- పరిష్కార పురోగతి అర్జీదారుకు తెలియాలి
- ఫిర్యాదుల నమోదు, ట్రాకింగ్, పరిష్కారానికి ఒకే డిజిటల్ ప్లాట్‌ఫాం
- ఆటో ఎస్కలేషన్, అవసరమైతే అప్పీలు వ్యవస్థ కూడా
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 26: ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే రాష్ట్ర, జిల్లా స్థాయిలో విజయవంతంగా కొనసాగుతున్న 'ప్రజావాణి'ని గ్రామీణ ప్రజలకు మరింత చేరువ చేయాలని, కార్యక్రమాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రజావాణి సేవలను మండల స్థాయికి విస్తరించాలని మిగతా 2లో..

## అందరూ భాగస్వాములు కావాలి

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు
- వెబ్‌సైట్ ద్వారా తన వివరాలను నమోదు చేసుకున్న సీఎం

2 లో..

## ఎవరెన్ని కుట్రలు పన్నినా..

# వచ్చేది బీఆర్ఎస్సే

- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పోవడం.. బీఆర్ఎస్ రావడం ఖాయం
- రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో ఒరిగిందేమీ లేదు
- ఆరు గ్యారెంటీల అమలుకు మంగళం పాడారు
- రేవంత్.. గుర్తింపు కోసం అడ్డదిడ్డం మాటలు
- యాంకర్ల నుంచి యాక్టర్ల వరకు సీఎం పేరునే మరచిపోతున్నరు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం
- పార్టీలో చేరిన హుజూర్‌నగర్ ఫార్వర్డ్‌బ్లాక్ నేత రఘు

2 లో..






## మాదక ద్రవ్యాల వినియోగం, అమ్మకాలపై కఠిన చర్యలు

- గుట్కా, పాన్ మసాలా, డ్రగ్స్ ఖైనీ వాడకంతో ప్రాణహాని
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- 10కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ల

2 లో..

## సామాజిక న్యాయంలో తెలంగాణ మార్గదర్శకం

- ఛండీగఢ్ 'చింతన్ శివిర్'లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్

2 లో..






## నేటి నుంచి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

- రాష్ట్రవ్యాప్తంగా 200 బృందాలు
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 26: ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ నుంచి మే నెల 23 తేదీ వరకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మిగతా 2లో..

సంపుటి: 1 సంచిక: 331 వార్త వేదిక సూర్య సోమవారం, 27 ఏప్రిల్, 2026

# కాల్పుల కలకలం





(మొదటి పేజీ తరువాయి)

ఏటా జరిగే శ్వేతసౌధం మీడియా కరస్పాండెంట్ల విందుకు అధ్యక్షుడి హోదాలో ట్రంప్ హాజరవడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. డిన్నర్ వద్ద సీక్రెట్ సర్వీసెస్ బృందం ఏర్పాటు చేసిన భద్రతా తనిఖీ కేంద్రాన్ని దాటుకొని ఓ దుండగుడు షాట్ గన్, హ్యాండ్ గన్, పలు కత్తులతో హోటల్‌లోనికి ప్రవేశించేందుకు ప్రయత్నించాడు. అడ్డుకున్న భద్రతా సిబ్బంది పైకి కాల్పులు జరిపాడు. వెంటనే ఎదురుకాల్పులు జరిపిన సిబ్బంది, అతన్ని వెంబడించి అదుపులోకి తీసుకొన్నాయి. ఈ కాల్పుల్లో ఓ సీక్రెట్ సర్వీస్ ఏజెంట్ గాయపడినట్లు వాషింగ్టన్ డీసీ పోలీస్ కమిషనర్ జెఫ్రీ వెల్లడించారు. నిందితుడిని 31 ఏళ్ల కోల్ థామస్ అలెన్‌గా గుర్తించారు. అతను కాలిఫోర్నియాలోని టోరెన్స్ ప్రాంతానికి చెందినవాడని, హిల్టన్ హోటల్‌లో అతిథి అని జెఫ్రీ చెప్పారు. కాల్పుల ఘటనలో అతిథులెవరికీ ఎలాంటి హానీ జరగలేదన్నారు. థామస్‌ను సోమవారం కోర్టులో హాజరుపర్చనున్నట్లు చెప్పారు. కాగా, హిల్టన్ హోటల్‌లోనే నిందితుడు ఆయుధాన్ని సిద్ధం చేసినట్లు ప్రత్యక్ష సాక్షిని ఉటంకిస్తూ అమెరికా మీడియా వెల్లడించింది. కాగా, ట్రంప్, ఆయన ప్రభుత్వంలోని అధికారులే నిందితుడి లక్ష్యమని తాత్కాలిక అటార్నీ జనరల్ టాడ్ మీడియాకు వెల్లడించారు.

## భయపడుతూ బతికే రకం కాదు: ట్రంప్

కాల్పుల ఘటన జరిగిన కొన్ని గంటల తర్వాత ట్రంప్ మీడియాతో మాట్లాడారు. సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు, అధికారులు అద్భుతంగా పనిచేశారని కొనియాడారు. క్షణాల్లోనే ఎంతో వేగంగా, ధైర్యంగా స్పందించి కాల్పులు జరిపిన వ్యక్తిని పట్టుకున్నట్లు వెల్లడించారు. తామంతా సురక్షితంగా ఉన్నామని ట్రంప్ పేర్కొన్నారు. అధ్యక్ష పదవి ప్రమాదాలతో కూడుకున్నదన్న విషయం తనకు స్పష్టంగా తెలుసని చెప్పారు. కానీ, తాను భయపడుతూ బతికే రకం కాదన్నారు. ''రిపబ్లికన్లు, డెమోక్రాట్లు, ఇండిపెండెంట్లు, కన్జర్వేటివ్‌లు, లిబరల్స్, ప్రోగ్రెసివ్స్.. ఇలా ఎంతో మంది ఆ రూమ్‌లో ఉన్నారు. ఈ ఘటన నేపథ్యంలో అమెరికన్లందరినీ ఒకటే అడుగుతున్నా. మనమధ్య ఏమైనా విభేదాలుంటే హృదయపూర్వకంగా, శాంతియుతంగా పరిష్కరించుకుందాం'' అని ట్రంప్ పేర్కొన్నారు. వాస్తవానికి కాల్పుల ఘటన తర్వాత తాను హోటల్‌లోనే ఉండి విందును కొనసాగిస్తానన్నానని.. సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు మాత్రం అక్కడ్నుంచి వెంటనే వెళ్లిపోవాలని నచ్చజెప్పారని ట్రంప్ వెల్లడించారు. మరో 30 రోజుల్లో ఈ విందు సమావేశాన్ని రీషెడ్యూల్ చేస్తానన్నారు. హిల్టన్ హోటల్‌లో నిర్వహించిన వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ డిన్నర్ కార్యక్రమంలో కాల్పుల ఘటనకు కొన్ని గంటల ముందు ఓ మీడియా సంస్థతో వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ట్రంప్ చేసే ప్రసంగాన్ని ఉద్దేశిస్తూ.. ఈ రాత్రి కొన్ని తూటాలు పేలనున్నాయన్నారు. కానీ, అక్కడ నిజమైన తూటాలు పేలడంతో ఆమె వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ఇదిలా ఉండగా, వాషింగ్టన్‌లోని హిల్టన్ హోటల్‌లోనే తాను కూడా బస చేసినట్లు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తెలిపారు. కాల్పుల ఘటన నేపథ్యంలో పాల్ హిల్టన్ హోటల్ నుంచి ఓ వీడియో విడుదల చేశారు. ట్రంప్‌పై హత్యాయత్నం జరగడం ఇది మూడోసారి. 2024 సెప్టెంబరులో పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ట్రంప్‌పై దుండగుడు కాల్పులు జరిపాడు. నాటి ఘటనలో ఒక తూటా ఆయన చెవికి తగులుతూ వెళ్లింది. ఆ ఘటన జరిగిన రెండు నెలల తర్వాత ఫ్లోరిడాలోని గోల్ఫ్‌కోర్స్ వద్ద ఆయుధంతో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు గుర్తించారు. ఓ ఏజెంట్ అతనిపై కాల్పులు జరిపారు. ట్రంప్‌ను సురక్షిత ప్రాంతానికి తరలించారు.

## ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదు: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: ట్రంప్‌పై జరిగిన దాడిని ప్రధాని మోదీ సహా వివిధ దేశాల నేతలు తీవ్రంగా ఖండించారు. దాడి నుంచి ట్రంప్ సురక్షితంగా బయటపడ్డారనే విషయం ఉపశమనం కలిగించిందని మోదీ అన్నారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇది ట్రంప్ ఒక్కరిపై లేక అమెరికాపై మాత్రమే జరిగిన దాడి కాదని ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అభిప్రాయపడ్డారు. ట్రంప్‌పై జరిగిన దాడిని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మెక్రాన్ కూడా తీవ్రంగా ఖండించారు. కాల్పుల ఘటన తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని బ్రిటన్ ప్రధాని స్టార్మర్ పేర్కొన్నారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, కెనడా ప్రధాని మార్క్ కార్నే, మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్, జపాన్ ప్రధాని సనాయె తకాచి, ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ కూడా ట్రంప్‌పై దాడిని ఖండించారు.

# 'ప్రజావాణి' విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. రాష్ట్ర స్థా యిలో హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో జిల్లా స్థా యిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్ర మం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ప్రజా వాణిలో అన్ని విభాగాలకు చెందిన అధికారులు ప్రజల నుంచి అర్జీలు, దరఖాస్తులను స్వీకరించి వాటిని వేగంగా పరిష్కంచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. అయితే, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో (ఎంసీహెచ్‌ఆర్‌డీ) ఆదివారం నిర్వహించిన స మావేశంలో ప్రజావాణికి సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో అధి కారులకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు చేశారు. దూర ప్రాంతాల నుంచి ప్రజలు హైదరాబాద్‌కు లేదా జిల్లా కేంద్రానికి వచ్చే బదులు ప్రజావాణి సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. అందులో భాగంగానే వెంటనే రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి ప్రారంభించాలని, తర్వాత దశలో మండల స్థాయికి ప్రజావాణిని విస్తరించాలని సూచించారు. ప్రజా వాణిలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అన్ని స్థాయిల్లో అధికారులకు పూర్తి అధికారాలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలిచ్చే ప్రతీ ఫిర్యాదును నమోదు చేయాలని, సంబంధిత విభాగాలకు పంపించాలని, పరిష్కార పురోగతిని అర్జీదారునికి తెలియజేయాలని స్పష్టం చేశారు. ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువులు ఉండాలని చెప్పారు. ఫిర్యాదుల నమోదు, ట్రాకింగ్, పరిష్కారానికి ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫాం అభివృద్ధి చేయాలని ఆదేశించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రియల్ టైమ్ మానిటరింగ్ ఉండాలని సూచించారు. ప్రతీ స్థాయిలో ప్రజావాణికి ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలోనూ, ప్రతి శాఖలో ప్రత్యేక ప్రజావాణి విభాగాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఒక స్థాయిలో పరిష్కారం కాకపోతే, పైస్థాయి అధికారికి అర్జీ అందేలా ఆటో ఎస్కలేషన్ వ్యవస్థను అమలు చేయాలని, అవసరమైతే అప్పీలు వ్యవస్థను కూడా ప్రవేశపెట్టాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించి, పెండింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డ్యాష్‌బోర్డ్ ద్వారా పరిష్కార పురోగతి తెలుసుకునే వీలుండాలని, ఎక్కడైనా ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులను బాధ్యులను చేయాలని చెప్పారు. ప్రజావాణి సేవల వికేంద్రీకరణతో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పెండింగ్ అర్జీల సంఖ్య తగ్గుతుందని, కిందిస్థాయిలోనే కొన్ని పరిష్కరించే వీలుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రజలకు నమ్మకంగా ఉండేలా ప్రజావాణి సేవలు అందించాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# జనగణనలో అందరూ పాల్గొనాలి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 26:

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణన-2027 కార్యక్రమంలో రాష్ట్ర ప్రజలందరూ భాగస్వాములు కావాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా సూచించారు. ఆదివారం ఆన్‌లైన్‌లో స్వీయ నమోదు ద్వారా తన వివరాలను నమోదు చేసి రాష్ట్రంలో జనగణన కార్యక్రమాన్ని గవర్నర్ అధికారికంగా ప్రారంభించారు. స్వీయ గణన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనాభా గణన అనేది ఒక కీలకమైన జాతీయ కార్యక్రమం అని, మన జనాభా, వారి సామాజిక ఆర్థిక స్థితిపై సమగ్రమైన చిత్రాన్ని అందిస్తుందని అన్నారు. అంతేకాకుండా జనగణన.. ప్రణాళిక, సుపరిపాలన, వనరుల సమాన పంపిణీకి పునాది అని, దీని ద్వారా అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికీ చేరుతాయని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి, గృహనిర్మాణం, మౌలిక సదుపాయాలకు సంబంధించిన విధి విధానాలను రూపొందించడంలో జనాభా గణన కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. కచ్చితమైన సమాచారంతో లక్షిత సంక్షేమ పథకాలను రూపొందించడానికి, జాతీయ పురోగతిని సమర్థంగా అంచనా వేయడానికి జనాభా గణన ప్రభుత్వానికి వీలు కల్పిస్తుందని తెలిపారు. తాను స్వయంగా తన వివరాలను నమోదు చేసుకున్నానని, ఈ ప్రక్రియ అత్యంత సరళంగా ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా స్వీయ జనగణనలో పాల్గొన్నారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు సంబంధించిన అంశాలను ముఖ్యమంత్రికి జనగణన అధికారులు వివరించగా.. వెబ్‌సైట్ ద్వారా ఆయన తన వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ ప్రక్రియలో రాష్ట్ర ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ భారతి హోళికేరి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, జాయింట్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ ప్రియాంక ఆల, ఐ అండ్ పీఆర్ కమిషనర్ సీహెచ్.ప్రియాంక ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.






# ఎవరెన్ని కుట్రలు పన్నినా.. వచ్చేది బిఆర్ఎస్సే

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 26:

ఏదేమైనా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పోవడం.. బీఆర్ఎస్ రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఇంట్లో కేసీఆర్ నాయకత్వంలో 2001లో పురుడుపోసుకున్న గులాబీ పార్టీకి దేశంలోనే ఎంతో విశిష్టత ఉన్నదని చెప్పారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో నిర్వ హించిన కార్యక్రమంలో హుజూర్‌నగర్‌కు చెందిన ఫార్వర్డ్ బ్లాక్ నేత పిల్లుట్ల రఘు పెద్ద సంఖ్యలో తన అనుచరులతో కలిసి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, 13 డిక్లరేషన్ల పేరిట ఆశలు కల్పించి ఓట్లేయించుకున్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిండా ముం చిందని మండిపడ్డారు. 100 రోజుల్లో అమలుచేస్తామని చెప్పి వెయ్యి రోజులైనా గ్యారెంటీలు ఎందుకు అమలు చే యడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో టీహబ్‌లో రూపుదిద్దుకున్న కంపెనీ స్కైరూట్‌కు రిబ్బన్ కటింగ్ చేసి రేవంత్‌రెడ్డి గొప్పలు చెప్పుకొన్నారని కేటీఆర్ విమర్శిం చారు. ఆయనను అక్కడ ఎవరూ పట్టించుకోలేదని, చివ రికి యాంకర్ కూడా ముఖ్యమంత్రి శ్రీధర్‌బాబు అని సం బోధించిందని గుర్తుచేశారు. 'సీఎం రేవంత్ పేరును యాం కర్లు, సినిమా యాక్టర్లు కూడా గుర్తుపెట్టుకోవడంలేదు.. ప్రజలైతే రేవంత్‌రెడ్డి పేరు తీస్తేనే బూతుల వర్షం కురిపి స్తున్నరు.. ముఖ్యమంత్రి పేరెత్తితే ముఖం తిప్పుకొం టున్నరు' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రెండున్న రేండ్ల పాలనలో కేసీఆర్ చేసిన పనులకు రేవంత్‌రెడ్డి రిబ్బన్ కట్ చేయడం తప్ప చేసిందేమీలేదని దెప్పిపొడిచారు. చిన్న చిన్న తప్పిదాలు, నేతల వ్యవహారశైలితో నల్లగొండ జిల్లాలో 11 సీట్లు కోల్పోయామని కేటీఆర్ చెప్పారు. కానీ ఇక్కడ కాంగ్రెస్ గెలిచి ఏం ఉద్ధరించిందని ప్రశ్నించారు. 'ఎన్నికల ముందు అప్పటి పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క గ్యారెంటీ కార్డులు ఇచ్చి 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి భద్రంగా దాచిపెట్టుకొమ్మన్నరు.. కానీ వెయ్యి రోజులు దాటినా అమలు మాత్రం మరచిపోయారు.. కాంగ్రెస్ నేతలు నటనలో కమల్‌హాసన్‌ను మించిపోయిండ్రు'అని ఎద్దేవాచేశారు. 'హామీలు ఏమైనయ్ అని అడిగితే ఎంత కండలు తిరిగిన మొనగాడైనా 3 నెలల్లో పిల్లలు పుటిస్తడా? అని రేవంత్‌రెడ్డి ఎకసెక్కాలాడుతున్నడు. మరి 30 నెలలైనా పిల్లలు పుట్టకుంటే ఏం అనాలో చెప్పాలి?' అని దెప్పిపొడిచారు. 2014కు ముందు యాభై, అరవై ఏండ్లు పాలించిన కాంగ్రెస్ నల్లగొండ జిల్లాకు ఏం చేసిందని కేటీఆర్ ప్రశ్నించారు. ఫ్లోరైడ్ మహమ్మారిని ఎందుకు తరిమికొట్టలేదని నిలదీశారు. జిల్లాను మూసీ దుర్గంధంతో నింపి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిందని మండిపడ్డారు. ఫ్లోరోసిస్‌తో నల్లగొండ వెన్నుపూస విరిగిపోయిందని వాపోయారు. కృష్ణానీళ్లు తాగి ఆరడుగులు పెరిగిన ఉత్తమ్‌కుమార్‌తో ఏమాత్రం ఉపయోగం లేదని ఎద్దేవాచేశారు. కేసీఆర్‌ను గద్దెదించేందుకు గడ్డం పెంచిండు తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీలేదని దుయ్యబట్టారు. రేవంత్‌రెడ్డి గద్దెనెక్కిన తర్వాత పదే పదే ఫ్లైట్ ఎక్కుడు, ఢిల్లీకి పోవుడు, మూటలు మోసుడు తప్ప రాష్ట్ర ప్రజలకు చేసిందేమీలేదని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికల ముందు దానవీర శూరకర్ణ సినిమాలో హీరో మాదిరి డైలాగులు కొట్టిన రేవంత్‌రెడ్డి రెండున్నరేండ్లుగా కుంభకర్ణుడిలా నిద్రపోతున్నారని విరుచుకుపడ్డారు.




## మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ అమ్మకాలపై కఠిన చర్యలు

- గుట్కా, పాన్ మసాలా, డ్రగ్స్ ఖైనీ వాడకంతో ప్రాణహాని
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- 10కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ల

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 26:

గుట్కా, పాన్ మసాలా, డ్రగ్స్, ఖైనీ వంటి హానికరమైన వాటిని వాడితే ప్రాణహాని తప్పదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. అందుకే మాదక ద్రవ్యాల వినియోగం, అమ్మకాలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. యువత ఇలాంటి వ్యసనాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తు దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని రాయదుర్గం సత్వ నాలెడ్జ్ పార్క్‌లో గ్లోబల్ ఓరల్ క్యాన్సర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నోటి క్యాన్సర్ మారథాన్‌లో పాల్గొన్న ఆయన, 10కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, యువత యోగా, వ్యాయామం వంటి మంచి అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. సైబరాబాద్ సీపీ రమేశ్ 5కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. గ్లోబల్ ఓరల్ క్యాన్సర్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కె. దిలీప్ కుమార్ మాట్లాడుతూ.. నోటి క్యాన్సర్‌పై అవగాహన కల్పించడానికి ఈ మారథాన్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తిస్తే చికిత్స సాధ్యమవుతుందని, ప్రజలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ అమ్మకాలపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటూ అణచివేస్తోందని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. యువత ఇలాంటి వ్యసనాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తు దిశగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. నగరంలోని రాయదుర్గం సత్వ నాలెడ్జ్ పార్క్‌లో గ్లోబల్ ఓరల్ క్యాన్సర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నోటి క్యాన్సర్ మారథాన్‌లో పాల్గొన్న మంత్రి, 10కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, యువత యోగా, వ్యాయామం వంటి మంచి అలవాట్లను అలవరచుకోవాలని కోరారు. చెడు అలవాట్ల వల్ల ప్రాణనష్టాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, సమాజంలో అవగాహన పెంపు అత్యవసరమని మంత్రి తెలిపారు. గుట్కా వంటి హానికర అలవాట్లపై చైతన్య కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని అన్నారు. పొగాకు వినియోగం వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులు పెరుగుతున్నాయని హెచ్చరించి, వాటికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. సైబరాబాద్ సీపీ రమేష్ 5కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. మరో అతిథిగా పాల్గొన్న బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు 2కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్లోబల్ ఓరల్ క్యాన్సర్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కె. దిలీప్ కుమార్, డాక్టర్ నాగ దీపిక, డాక్టర్ సౌమ్య, డాక్టర్ వినూత్న, డాక్టర్ చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక న్యాయంలో తెలంగాణ మార్గదర్శకం

- ఛండీగఢ్ 'చింతన్ శివిర్'లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 26:

దేశవ్యాప్తంగా సామాజిక న్యాయం, బలహీనవర్గాల సాధికారత, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఆది వారం ఛండీగఢ్‌లో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత మంత్రి త్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'చింతన్ శివిర్-2026' సద స్సుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల మం త్రులు, ఉన్నతాధికారులతో కలిసి బలహీనవర్గాల సమగ్ర అభివృద్ధిపై జరిగిన చర్చావేదికలో మంత్రి కీలక సూచనలు చేశారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ నమూనాలు క్షేత్రస్థాయిలో అద్భుత ఫలితాలను ఇస్తున్నాయని వివరించారు. పథకాల అమ లులో వేగవంతం, పారదర్శకత కోసం డిజిటల్ విధానాలు, డీబీటీ, జియో ట్యాగింగ్ వంటి సాంకేతికతను వాడుతున్నట్లు తెలిపారు. ఈ చింతన్ శివిర్ ద్వారా రాష్ట్రాల మధ్య ఉత్తమ విధానాల మార్పిడి జరిగిందని, సామాజిక న్యాయ రంగంలో కేంద్ర రాష్ట్రాల మధ్య సమన్వయం మరింత పెరగాలని ఆయన ఆకాంక్షించారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. యూనివర్సిటీ శాస్త్రవేత్తలు, విద్యార్థులు, వ్యవసా యశాఖ అధికారులు కలిపి 200 బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. వీరు 400 గ్రామాల్లో రైతులతో నేరుగా సమావేశాలు నిర్వహిస్తారని ఆదివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యూరియా వాడకం తగ్గింపు, సమతుల్య ఎరువుల వినియోగం, పంట మార్పిడి, మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి విత్తనాల సాగు, సాగునీటి ఆదా, సేంద్రియ వ్యవసాయం లాంటి అంశాలపై సుమారు 2.45 లక్షల మంది రైతులకు అవగాహన కల్పిస్తార న్నారు. వ్యవసాయశాఖ, పౌరసరఫరాలశాఖ అధికారులు, రైస్‌మిల్ల ర్లతో చర్చల అనంతరం రాష్ట్రంలో సాగుకు అనువైన, అధిక దిగుబడి ఇచ్చే 8 సన్నరకాలను గుర్తించినట్లు తెలిపారు. బీపీటీ-5204, తెలంగాణ (ఆర్ఎన్ఆర్- 15048), కేఎన్ఎం- 1638, జైశ్రీరామ్, హెచ్ఎంటీ, వరంగల్- 962, వరంగల్- 44, టీజీసీ-1798 రకాలను సాగుచేస్తే మార్కెట్లో డిమాండ్ ఉంటుందని వివరించారు. వరితోపాటు రైతులు పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు, పామాయిల్ సాగుచేసేలా అవగాహన కల్పించాలని క్షేత్రస్థాయికి వెళ్లే బృందాలకు ఆయన సూచించారు.

సంచిక: 331 వార్త వేదిక సూర్య || హైదరాబాద్ సోమవారం, ఏప్రిల్ 27, 2026 ||



## స్నేహితునికి ఆర్థిక సహాయం అందజేసిన పూర్వ విద్యార్థులు

**గట్టుప్పల.ఏప్రిల్ 26.వార్త వేదిక సూర్య:**
గట్టుప్పల మండల కేంద్రనికి చెందిన గుర్రం రవి వెన్నుపూస సమస్యతో బాధపడుతున్న రవిని పూర్వ విద్యార్థులు పరామర్శించి వారికి ఆర్థికంగా 1991-1992 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు 51.000 వేల రూపాయల ను ఆసుపత్రి ఖర్చులకు వారికి అందజేశారు. చేరుపల్లి బాస్కర్, గజావెల్లి లక్ష్మయ్య బిక్షమాచారి, జెల రామదాసు,శేఖర్ రెడ్డి ఇంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మే 1న బహిరంగ సభ,ర్యాలీ కరపత్రం ఆవిష్కరణ- సీఐటీయూ

**నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 26 (వార్తా వేదిక సూర్య )**



ప్రపంచ కార్మిక దినోత్సవం మే ఒకటిన కార్మిక హక్కుల కోసం పోరాడిన అమరవీరుల స్మరించుకుంటూ నేటి పాలకుల అవలంబిస్తున్న విధానాలపై ప్రతిఘటించి పోరాడుతామని ప్రతిజ్ఞ పూనుతూ మే 1 న సీఐటీయూ ఆధ్వర్యంలో సుభాష్ విగ్రహం దగ్గర బహిరంగ సభ నిర్వహిస్తున్నామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య ,జిల్లా సహాయ కార్యదర్శి అవుట రవీందర్‌లి తెలిపారు. ఆదివారం సిఐటియు నల్గొండ పట్టణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మే 1 న జరుగు బహిరంగ సభ కరపత్రం నెహ్రూగంజ్ హమాలి యూనియన్ కార్యాలయం దగ్గర ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలోని అన్ని రంగాల యూనియన్ జండాలను ఉదయం 6 నుండి 8 గంటల వరకు ఆవిష్కరణలు చేసుకొని 9 గంటలకు సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గర జరిగే బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు. 3వ సారీ అధికారంలోకి వచ్చిన బి.జె.పి. ప్రభుత్వం నాడు పోరాడి సాధించిన కార్మిక చట్టాలను కాలరాస్తూ, 8 గంటల పని విధానాన్ని రద్దుచేస్తూ ఇప్పుడున్న పెట్టుబడి దారీ వర్గానికి తొత్తుగా మారిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా కార్మికుల పొట్టగొడుతూ పని గంటలు పెంచిందని,4 లేబర్ కోడ్లు తీసుకొచ్చి కార్మికుల హక్కులను హరించి వేస్తుందని అన్నారు. ఈ లేబర్ కోడ్లు వలన కార్మికులు సంఘాలు పెట్టుకునే హక్కు లేదు. సమ్మె చేసే హక్కు లేదు. యాజమానులకి బానిసలుగా పరిచర్ల పరిస్థితి ఏర్పడిందని, మరల పాతరోజుల లాగా వెట్టి చాకిరి, గొడ్డు చాకిరి చేయాల్సిన పరిస్థితులు వచ్చినాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, విమాన, యల్.ఐ.సి, బి.యస్.యన్.యల్. ఇంకా పలు రకాల ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకి అప్పజెప్పుతున్నదని అన్నారు. దీనితో ప్రభుత్వరంగ సంస్థలలో ఉపాధి కోల్పోవలసిన పరిస్థితి వచ్చింది. ఇంకా దేశవ్యాప్తంగా గ్రామీణ స్థాయిలో ఉన్న రైతాంగానికి వ్యతిరేకంగా 3 నల్లచట్టాలను తీసుకవచ్చి రైతులకు కూడా అన్యాయం చేస్తున్నటువంటి పరిస్థితి ఉంది. అలాగే విద్యుత్ ప్రైవేటీకరణ చట్టం, విత్తన చట్టం తీసుకవచ్చి రైతులకు అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు. వ్యవసాయ కార్మికులకు పనిదినాలు పెంచి రాష్ట్రాలకు ఇవ్వాల్సిన నిధులు తగ్గించి, వ్యవసాయ కార్మికుల పొట్టకొట్టే పరిస్థితి చేస్తున్నది. కావున కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మికులు ఐక్యం కావాల్సిన అవసరం ఉన్నది. అన్నిరంగాల కార్మికులు, కర్షకులు ఒక్క వేదిక మీదకు వచ్చి మే 1 న జరిగే బహిరంగ సభ అనంతరం పెద్ద గడియారం వరకు ర్యాలీ ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ కార్యదర్శి బొమ్మకంటి లక్ష్మీపతి, సభ్యులు కారింగు జగదీష్, దూదిమెట్ల వెంకన్న,బి ఎల్లయ్య,వి సందీప్, ఎస్ వంశీ, ఏ రాజు, బి లింగస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# సంత ఒకపక్క, రోడ్డు పనులు మరోపక్క





## ఆదివారం వస్తే చాలు ట్రాఫిక్ కష్టాలు ట్రాఫిక్ తో సతమతమవుతున్న వాహనదారులు ప్రజలు ఆదివారం వాహనాలతో కిటకిటలాడిన జాతీయ రహదారి

**చౌటుప్పల్ ఏప్రిల్ 26 వార్త వేదిక సూర్య**
చౌటుప్పల్ ప్రధాన రహదారిపై నరకం చూస్తున్న వాహనదారులు చౌటుప్పల్‌లో ప్రతి ఆదివారం ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. సంత ఒకపక్క, రోడ్డు ఫ్లేవర్/మరమ్మతు పనులు మరోపక్క జరుగుతుండటంతో ప్రధాన రహదారిపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం వారసంతకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది రైతులు, ప్రజలు వస్తుంటారు. దీనికి తోడు ప్రస్తుతం పట్టణంలో సాగుతున్న రోడ్డు పనుల వల్ల రాకపోకలు స్తంభించిపోతున్నాయి. గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతోంది. ప్రజల ఆవేదన ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక పోలీసులను ఏర్పాటు చేయాలి. సంతకు ప్రత్యామ్నాయ స్థలం కేటాయించాలి లేదా పనులు త్వరగా పూర్తి చేయాలి. అంబులెన్స్‌లు, కూడా ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారులు వెంటనే స్పందించి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# కమ్యూనిస్టు లు ఆశయాలు కోసం చివరివరకు పోరాడుతారు




**గట్టుప్పల ఏప్రిల్ 26.వార్త వేదిక సూర్య:**
ఆశపడి కొందరు రాజకీయాల్లోకి వస్తారని కమ్యూనిస్టులు ఆశయం కోసం కడవరకు పోరాడుతారని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి అన్నారు ఆదివారం గట్టుప్పల మండల కేంద్రానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ పెద్దగోని యాదయ్య స్మారక స్థూపాన్ని జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి ఎమ్మెల్సీ నేల్లికంటి సత్యం ఆవిష్కరించారు. వారు దేశ రాజకీయాల్లో కార్పోరేట్ పారిశ్రామిక వర్గాలు ప్రవేశించి రాజకీయాలను వ్యాపారంగా మారుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు ప్రజా సేవే పరమావధిగా భావించే కమ్యూనిస్టులు చిరకాలం ప్రజల హృదయాల్లో నిలిచిపోతారని అన్నారు యాదయ్య తన జీవితకాలం కుటుంబం కన్నా పార్టీని ప్రాణంగా పెట్టి పని చేశాడని కొనియాడారు ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు.ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ దోపిడీ లేని సమ సమాజ స్థాపనే దేయంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు యాదయ్య గట్టుప్పల ప్రాంతంలో కమ్యూనిస్టు భావజాలాన్ని బడుగు బలహీన వర్గాల ప్రజలకు వివరిస్తూ అనేక పోరాటాల్లో తనదైన పాత్ర పోషించాడని కొనియాడారు వారి కుటుంబం కమ్యూనిస్టు కుటుంబంగా ఎదగడం సంతోషకరమని అన్నారు మూడు దశాబ్దాల కాలంగా తెలంగాణ ప్రాజెక్టుల సాధన కోసం సిపిఐ నిరంతర పోరాటాలు సాగిస్తుందని తెలిపారు దిండి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాల పూర్తి కోసం సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్పారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# మోడీ ప్రభుత్వ ఫాసిస్ట్ విదానాల్లో భాగమే ఎస్.ఐ.ఆర్ - డీ లిమిటేషన్ విధానం

### జె.వి చలపతి రావు సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు




**నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 26 (వార్తా వేదిక సూర్య )**
కేంద్రంలో ఆర్.ఎస్.ఎస్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఫాసిస్ట్ విధానాలను వేగవంతం చేసిందని, అందులో భాగమే ఎస్.ఐ.ఆర్ - డీ లిమిటెషన్ విధానమని సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ జె.వి చలపతి రావు అన్నారు.నకిరేకల్ పట్టణంలోని కామ్రేడ్ యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో సీపీఐ (యం -యల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బీజేపీ తన రహస్యం ఎజెండాను అమలు చేయడానికి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఎస్.ఐ.ఆర్ మరియు డీ లిమిటెషన్ పద్ధతిని తీసుకువచ్చిందని అన్నారు. దీని మూలంగా దక్షిణ భారత్ ప్రజలపై సామజిక, రాజకీయ, ఆర్థిక దోపిడీకి, అసమానతలకు పరాకాష్టగా మారుతుందని అన్నారు. బీజేపీ కేంద్రంలో నాలుగోసారి అధికారంలోకి రావడానికి మార్గం సులభం చేసుకుంటుందని ఉత్తర భారత్ లో పార్లమెంట్ సీట్లు పెంచి, దక్షిణాది రాష్ట్రాలను అస్థిర పరుస్తుందని అన్నారు. ఓట్ల తొలగించడం, ప్రజా ఉపయోగ చట్టాలను రద్దు చేయడం లాంటి విధానాలను అనుసరిస్తూ ఫాసిస్ట్ రాజ్య నిర్మాణానికి పాల్పడుతున్నాదని అన్నారు. డీ లిమిటేషన్ భవిష్యత్తులో ప్రజాస్వామ్య విధానానికి గొడ్డలి పెట్టు అని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు ఉద్యమించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ కార్యదర్శి సాగర్, పి . డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు పి. మహేష్, ఐ ఎఫ్ టి యూ రాష్ట్ర నాయకులు అరుణక్క, ఏ ఐ కే యం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షులు గజ్జి రవి,పి . డి ఎస్ యు రాష్ట్ర నాయకులు కంచనపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై 'మణికొండ'లో నిరసన

### పుప్పాలగూడ స్మశాన వాటిక రహదారి పునరుద్ధరణే ప్రధాన డిమాండ్

### తేల్చి చెప్పిన బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ

**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 26 ( వార్త వేదిక సూర్య )**
మణికొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి (బి.ఆర్.ఎస్) పార్టీ ఆందోళన బాట పట్టింది. మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌గా మారినప్పటికీ, ప్రజలు ఎదుర్కొంటున్న కనీస సమస్యలు ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయని, వీటిపై ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ముఖ్యంగా పుప్పాలగూడ గ్రామం నుంచి స్మశాన వాటికకు వెళ్లే రహదారిని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ 27 న (సోమవారం) ఉదయం 9:00 గంటలకు నిరసన కార్యక్రమం చేపట్టనున్నారు. మణికొండలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం పక్కన ఉన్న వాటర్ ట్యాంక్ వద్ద ఈ ఆందోళన కార్యక్రమం జరగనుంది.

సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం తప్పదు:
ఈ సందర్భంగా మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ ఇప్పటికే అధికారులకు పలుమార్లు వినతులు సమర్పించాం. సమస్యలు తీర్చకపోతే నిరసనలు చేపడతామని ముందే హెచ్చరించాం. అధికారుల మొండి వైఖరి వల్లే ఇప్పుడు రోడ్డెక్కాల్సి వస్తోంది అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇదే తీరుగా అపరిష్కృత సమస్యలపై పార్టీ తరపున నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో పాటు స్థానిక ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్‌గా సోలిపేట శ్రీనివాస్ రెడ్డి నియామకం

**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 26 ( వార్త వేదిక సూర్య )**



హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (జీహెచ్ఎంసీ)లో భాగంగా రాజేంద్రనగర్ జోన్‌కు కొత్త జోనల్ కమిషనర్‌గా సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బదిలీ ఆదేశాలు విడుదల చేశారు.ప్రస్తుతం చార్మినార్ జోనల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న సోలిపేట శ్రీనివాస్ రెడ్డి , తాజా ఉత్తర్వుల ప్రకారం రాజేంద్రనగర్ జోన్‌కు బదిలీ అయ్యారు. పట్టణ పరిపాలనలో ఆయనకు ఉన్న అనుభవం, ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవతో రాజేంద్రనగర్ ప్రాంత అభివృద్ధికి మరింత తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# అత్తాపూర్‌లో ప్రధాని 'మన్ కీ బాత్' వీక్షణ

### - శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ అగ్రగామి: నారగూడెం మల్లారెడ్డి

**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 26 ( వార్త వేదిక సూర్య ) :**
ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన 'మన్ కీ బాత్' కార్యక్రమం దేశాభివృద్ధికి దిశానిర్దేశం చేస్తోందని చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి అన్నారు. ఆదివారం అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడలోని బూత్ నంబర్ 210 అధ్యక్షుడు పొట్ట అనిల్ నివాసంలో ఏర్పాటు చేసిన మన్ కీ బాత్ 133వ ఎపిసోడ్ వీక్షణ



కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. విజ్ఞాన శాస్త్రాన్ని దేశ ప్రగతితో ముడిపెట్టి ప్రధాని మోడీ ముందుకు సాగుతున్నారని కొనియాడారు. ముఖ్యంగా సివిల్ న్యూక్లియర్ ప్రోగ్రాం ద్వారా ఇండస్ట్రియల్, హెల్త్ కేర్, అగ్రికల్చర్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయన్నారు. తమిళనాడులోని కల్పక్కం అణు విద్యుత్ కేంద్రం సాధించిన విజయం భారత్ గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. స్వచ్ఛ ఇంధనం, డిజిటల్ సాధికారత వైపు యువత అడుగులు వేయాలని ప్రధాని పిలుపునిచ్చారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ ఆఫీస్ సెక్రటరీ సాబాధ విజయ్ కుమార్, అత్తాపూర్ డివిజన్ బీజేపీ కార్యదర్శి పొట్ట గాయత్రి, 238 బూత్ క్రియాశీల సభ్యురాలు సాబాద స్వప్న మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాటేదాన్‌లో వైభవంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు

## ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 26 ( వార్త వేదిక సూర్య ) :
అత్తాపూర్ సర్కిల్, మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ టీఎన్‌జీఓస్ కాలనీలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారి జయంతి వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే అమ్మవారికి విశేష అభిషేకాలు, కుంకుమార్చనలు, అలంకరణలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. భక్తులు క్యూలైన్లలో వేచి ఉండి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ వేడుకలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. వాసవి మాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో



ఉండాలని, సమాజంలో శాంతి, ఐక్యత నెలకొనాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలోనూ, నియోజకవర్గ అభివృద్ధిలోనూ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్, ఆలయ చైర్మన్ సోమ శ్రీనివాస్ గుప్తా, డివిజన్ అధ్యక్షుడు ధనంజయ, ప్రేమ్ గౌడ్, సంకురి జయ ప్రకాశ్ నేత, గట్టయ్య తదితరులు అలాగే ఆర్య వైశ్య ప్రముఖులు అర్థం లక్ష్మయ్య గుప్తా, సిరంగి బుచ్చయ్య గుప్తా, వీరబొమ్మ లింగయ్య గుప్తా, ఎ. లక్ష్మీనారాయణ గుప్తా,



కలకొండ రామలింగయ్య గుప్తా, సరాబు అనంతం గుప్తా, వీరబొమ్మ సురేష్ గుప్తా, అర్థం శ్రీనివాసులు గుప్తా, పానుగంటి శేఖర్ గుప్తా, గట్టు అంజనేలు, ఓరుగంటి మల్లేష్ గుప్తా, గొంగల వేంకటేశం గుప్తా, సోమ సందీప్ తదితరులు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రి రాకతో స్తంభించిన ఓఆర్ఆర్..

### వాహనదారుల వినూత్న నిరసన!

### పుప్పాలగూడ టోల్ గేట్ వద్ద హోరెత్తిన కార్ల హారన్లు

### గంటల తరబడి ట్రాఫిక్ నిలిపివేతపై ప్రయాణికుల ఆగ్రహం

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 26 ( వార్త వేదిక సూర్య ) :



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనల కారణంగా ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో సామాన్య ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదివారం పుప్పాలగూడ టోల్ గేట్ సమీపంలో పోలీసులు గంటకు పైగా వాహనాలను నిలిపివేయడంతో, ఆగ్రహించిన వాహనదారులు తమ కార్ల హారన్లను ఏకధాటిగా మోగిస్తూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు.

నార్సింగి, గచ్చిబౌలి, జనవాడ వంటి ప్రాంతాల్లోని కన్వెన్షన్ సెంటర్లలో జరిగే శుభకార్యాలకు, ప్రైవేట్ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి తరచుగా రహదారి మార్గంలో ప్రయాణిస్తుండటమే ఈ సమస్యకు కారణమని ప్రజలు మండిపడుతున్నారు. అత్యవసర పనుల నిమిత్తం బయటకు వెళ్లే వారు, విమానా శ్రయానికి వెళ్లే ప్రయాణికులు ప్రతిరోజూ గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం పుప్పాలగూడ వద్ద పోలీసులు రహదారిని దిగ్బంధించడంతో వాహనదారులు పోలీసులను ప్రశ్నించారు. ఈ క్రమంలో పోలీసులకు, ప్రయాణికులకు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. ప్రశ్నించిన వారిని 'లోపల వేస్తాం' అంటూ పోలీసులు బెదిరించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో విసిగిపోయిన వందలాది మంది వాహనదారులు రోడ్డుపైనే కార్లు నిలిపివేసి, సైరన్లతో నిరసన తెలుపుతూ ముఖ్య మంత్రి తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిత్యం ప్రజల మధ్య ఉండే ప్రజాప్రతినిధుల పర్యటనల వల్ల ప్రజలకే ఇబ్బంది కలగడం ఎంతవరకు సమంజసమని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్య మంత్రి పర్యటనల సమయంలో కనీసం సర్వీస్ రోడ్ల ద్వారా అయినా ప్రయాణికులను అనుమతించాలని, ప్రోటోకాల్ పేరుతో గంటల తరబడి రోడ్లను మూసివేయడం మానుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



# గంధంగూడలో ఘనంగా 'హిందూ మహా సమ్మేళనం'

### కేసరి వర్ణంతో పులకించిన హైందవకోట బస్తీ

### తరలివచ్చిన 3800 మంది ప్రతినిధులు..

### హాజరైన రాహుల్ మహారాజ్

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 26 ( వార్త వేదిక సూర్య ) :



హైందవకోటలోని గంధంగూడలో నిర్వహించిన 'హిందూ మహా సమ్మేళనం' శనివారం భక్తజన సందోహం మధ్య అత్యంత దిగ్విజయంగా ముగిసింది. ఏప్రిల్ 25 సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ప్రజలు అనూహ్య సంఖ్యలో తరలివచ్చారు. సుమారు నాలుగు గంటల పాటు సాగిన ఈ సమ్మేళనంతో హైందవకోట బస్తీ పరిసరాలన్నీ కాషాయమయంగా మారి ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపాయి. ఈ మహా సమ్మేళనానికి బాపూ ఘాట్ సంగం దేవాలయ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ రాహుల్ మహారాజ్ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. సుమారు 3800 మంది హాజరైన ఈ కార్యక్రమంలో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగానిలిచాయి.సమ్మేళనంలో వక్తలు ప్రసంగిస్తూ.. హిందువులందరూ ఐక్యమత్యంతో ఉండాలని, ధైర్యంతో కష్టాలను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణతో పాటు మన సనాతన కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాలని, పిల్లలకు ధార్మిక విలువలను నేర్పించాలని సూచించారు. హైందవకోటలోని హిందూ సమాజం ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను భుజాన వేసుకుని ముందుండి నడిపించి, సమ్మేళనాన్ని విజయవంతం చేశారు.

# ఆదర్శ కాలనీలో శ్రీ గాయత్రి పొదుపు సంఘం 26వ వార్షికోత్సవం








### - 14 మందితో మొదలై.. రూ. 5.55 కోట్లకు చేరిన సంఘం ప్రయాణం

### - పారదర్శకంగా ఆదాయ-వ్యయ వివరాల వెల్లడి

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 26 ( వార్త వేదిక సూర్య ) :
అత్తాపూర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీలో వెలసిన శ్రీ గాయత్రి పొదుపు సంఘం 26వ వార్షికోత్సవం ఆదివారం స్థానికంగా అత్యంత వైభవంగా నిర్వహించారు . సంఘ సభ్యుల సమక్షంలో జ్యోతి ప్రజ్వలనతో ఈ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సంఘ నిర్వాహకులు వార్షిక నివేదికను ప్రవేశపెట్టారు. సంఘం సాధించిన ప్రగతిని వివరిస్తూ.. వసూళ్లు, చెల్లింపుల పట్టికలు, ఆదాయ-వ్యయ వివరాలు, బాధ్యతలు మరియు సంఘం ఆస్తుల వివరాలను సభ్యులకు పూసగుచ్చినట్లు వివరించారు. సభ్యులం దరికీ ఆర్థిక అంశాలపై పూర్తి అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. సంఘం సాధించిన వృద్ధి సభ్యులను విశేషంగా ఆకట్టుకుంది. 2000 సంవత్సరంలో కేవలం 14 మంది సభ్యులతో చిరు ప్రయాణంగా మొదలైన ఈ సంఘం, ప్రస్తుతం 681 మంది సభ్యులతో భారీ సంస్థగా ఎదిగింది. ప్రస్తుతం సంఘం వద్ద రూ. 5,55,11,133 (ఐదు కోట్ల యాభై ఐదు లక్షల పదకొండు వేల నూట ముప్పై మూడు రూపాయల) నిధులు ఉన్నట్లు నిర్వాహకులు అధికారికంగా ప్రకటించారు.

సంఘం యొక్క ప్రతి పైసాకు చట్టబద్ధమైన ఆడిటింగ్ నిర్వహించి, పక్కాగా లెక్కలు ఉంచుతుండటం వల్ల సభ్యుల్లో అచంచలమైన నమ్మకం ఏర్పడింది. పాలకవర్గం సమర్థత, సభ్యుల నిరంతర సహకారమే ఈ అద్భుత విజయానికి కారణమని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఈ మహాసభలో సభ్యులు, శ్రేయోభిలాషులు మరియు ఆడిటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘం సాధించిన ప్రగతిపై హర్షం వ్యక్తం చేశారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సలహాదారులుగా కూడికల గణమ్మ పాల్గొన్నారు. సంఘ అధ్యక్షుడిగా ఏదిరే శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా దశపతి బిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా ఏర్వ కుమారస్వామి, సహాయ కార్యదర్శిగా దశపతి రాజు, కోశాధికారిగా గుర్రం తిరుపతమ్మ వ్యవహరిస్తున్నారు.పాలక వర్గ సభ్యులుగా ముదిగొండ సత్యనారాయణ,

గాజుల సురేష్ యాదవ్, కూడికల ప్రభాకర్, అదేట్ల బాలరాజ్, అదేట్ల నరేష్, గంజి శ్రీశేలం, మాసిని వనజ, గంజి రాజేశ్వరి, సగ్గం మహేందర్, మేకల సాయికిషోర్, సాక మమత ఉన్నారు.ఆడిటర్‌గా రెడ్డి విజయసింహారెడ్డి, బాలాజీ అసోసియేషన్ మేనేజర్‌గా బొల్ల లక్ష్మీనారాయణ, గుమస్తాలుగా గంజి మార్కండేయ, ఏశాల శివ సంఘ సభ్యులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పల్లెచెరువులో వైభవంగా శ్రీ బొడ్రాయి ప్రతిష్ఠాపన



### ముఖ్య అతిథిగా హాజరైన రాజేంద్రనగర్ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 26 ( వార్త వేదిక సూర్య ) :
రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ పల్లెచెరువు గ్రామంలో శ్రీ బొడ్రాయి (నాభి శిల) ప్రతిష్టాపన కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక మహోత్సవానికి రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసం తోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తిభావం వల్ల సమాజంలో శాంతి, సామరస్యం నెలకొంటాయని ఆయన పేర్కొన్నారు. ఆలయ కమిటీ వారు కార్యక్రమాన్ని ఎంతో క్రమశిక్షణతో నిర్వహిం చడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యంజాల సత్తయ్య, గోషామహల్ కృష్ణ, యాంజల సురేష్, గడ్డం కృపాకర్, సునీల్, చంద్ర, చరణ్, యాంజల టీ. చిన్న, రమేష్ రెడ్డి, అమర్ రెడ్డి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

# గంధంగూడలో వైభవంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

మైలర్ దేవ్ పల్లి,ఏప్రిల్ 26 ( వార్త వేదిక సూర్య ) :



బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారి జయంతి వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది.

ఉదయం నుండే ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేపట్టారు. లోక కల్యాణార్థం ఆలయ ప్రాంగణంలో గణపతి హోమం, అనంతరం అత్యంత భక్తిశ్రద్ధలతో సామూహిక చండీ హోమాన్ని నిర్వహించారు. ఈ హోమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చండీ హోమంలో పాల్గొన్న భక్తులు అమ్మవారికి వడి బియ్యం సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. 'జై వాసవి.. జైజై వాసవి' అనే నినాదాలతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. ముఖ్యంగా గత 20 వారాలుగా ప్రతి శుక్రవారం అమ్మవారికి వడి బియ్యం పోసి భక్తిని చాటుకున్న మహిళలకు, ఆలయ కమిటీ వారు గౌరవంగా చీరలు, సారెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ వేడుకలో సొలస మోహన సురేశ్, విశ్వనాథం సురేందర్, గోనుగుంట్ల రమేష్ కుమార్, సిరిపురం పురుషోత్తం, రవీంద్ర కులకర్ణి, రాచూరి సందీప్, గుడిపాటి శివకృష్ణ, వెంకట్ రెడ్డి తదితర భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సొంత నిధులతో వీధి దీపాలు ఏర్పాటు చేసిన మాజీ వార్డు మెంబర్ మన్నే వాసవి నవీన్ ముదిరాజ్

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 26 ( వార్త వేదిక సూర్య ) :
రాజేంద్రనగర్ నియోజకవర్గం 122 డివిజన్ పరిధిలోని ఓం నగర్ కాలనీలో గత ఏడాది కాలంగా వీధి దీపాలు వెలగక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై కాలనీవాసులు పలుమార్లు జీహెచ్ఎంసీ అధికారులకు, పాత మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మొరపెట్టుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. కాలనీ చీకటిమయంగా మారి, రాత్రి వేళల్లో మహిళలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన మాజీ కిస్మత్‌పూర్ వార్డు మెంబర్ మన్నే వాసవి నవీన్ ముదిరాజ్ స్పందించారు. అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూనే, సామాజిక బాధ్యతతో తన సొంత నిధులతో కాలనీలోని పలు కీలక ప్రాంతాలలో కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా మన్నే వాసవి నవీన్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ఏడాది కాలంగా సమస్య ఉన్నా పట్టించుకోకపోవడం విచారకరం. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ అధికారులు కళ్ళు తెరిచి, 122 డివిజన్ పరిధిలోని ఓం నగర్ కాలనీలో నెలకొన్న మిగతా వీధి దీపాల సమస్యను వెంటనే శాశ్వతంగా పరిష్కరించాలి అని డిమాండ్ చేశారు. తమ సమస్యపై స్పందించిన నవీన్ ముదిరాజ్ కి కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సైబర్ బాధితులకు రూ. 21.6 లక్షల రీఫండ్

### ఐదుగురు నిందితుల అరెస్ట్!

మల్కాజిగిరి , ఏప్రిల్ 26 ( వార్త వేదిక సూర్య )
మల్కాజిగిరి సైబర్‌క్రైమ్ పోలీసులు గత వారం రోజుల్లో ఐదు కేసులను ఛేదించి నిందితులను అరెస్ట్ చేసినట్లు డీసీపీ నాగలక్ష్మి వెల్లడించారు. బాధితులకు రూ. 21,60,112 రిఫండ్ ఇచ్చినట్లు తెలిపారు. మొత్తం ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు వివరించారు. స్టాక్ ట్రేడింగ్‌లో పెట్టుబడి పెడితే లాభాలిస్తామంటూ నమ్మించి సైబర్‌నేరగాళ్లు బాధితుడి రూ. 51.50 లక్షలు మోసం చేశారు. ఈ కేసులో వెస్ట్‌గోదావరి జిల్లాకు చెందిన కడాలి వెంకట కృష్ణను అరెస్ట్ చేశారు. నిందితుడు సైబర్‌నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు.

మరో ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ కేసులో బాధితుడి వద్ద నుంచి సైబర్‌నేరగాళ్లు రూ. 1,44,20,000 మోసం చేశారు. ఈ కేసులో తిరుపతి జిల్లాకు చెందిన పాముల వెంకటేశ్‌ను అరెస్ట్ చేశారు. మరో కేసులో బాధితుడు రూ. 4.43 లక్షలు మోసపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న సైబర్‌క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టి, నిందితుడు చార్మినర్‌కు చెందిన మహ్మద్ యూనస్‌గా గుర్తించి అరెస్ట్ చేశారు. డిజిటల్ అరెస్ట్‌లో బాధితురాలి వద్ద నుంచి సైబర్‌నేరగాళ్లు రూ. 64 లక్షలు కొట్టేశారు. ఈ కేసులో సికింద్రాబాద్‌కు చెందిన సోనబోయిన రమేశ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. లోన్ ఇప్పిస్తామంటూ నమ్మించి బాధితుడి వద్ద నుంచి రూ. 5.11 లక్షలు కాజేసిన కేసులో నల్గొండ జిల్లాకు చెందిన కాలకొండ మహేశ్‌ను పట్టుకున్నారు.

## వేసవి మంట.. విద్యార్థులకు తంటా

### తరగతి గదుల్లో ఉడికిపోతున్న విద్యార్థులు
### సమ్మర్ సెలవుల్లేక విద్యార్థుల విలవిల
### ఈ పరిస్థితుల్లో ఇంజినీరింగ్, డిగ్రీ విద్యార్థులకు పరీక్షలు

హైదరాబాద్, ఏప్రిల్ 24 ( వార్త వేదిక సూర్య ):
రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు ఠారెత్తిస్తున్నాయి. 43-45 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయి. ముఖ్యంగా ఉదయం 10 గంటలు దాటిందంటే బయట అడుగుపెట్టాలంటేనే జనం జంకుతున్నారు. పరిస్థితులిలా ఉంటే.. రాష్ట్రంలోని డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులకు తంటాలు తప్పడంలేదు. పాఠశాల, ఇంటర్ విద్యార్థులకు సర్కార్ వేసవి సెలవులిచ్చింది. డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులకు సమ్మర్ సెలవుల్లేక విద్యార్థులు విలవిల్లాడుతున్నారు.

సెమిస్టర్ ఎగ్జామ్స్ కూడా ఉండటంతో ఉక్కపోతల మధ్యే పిల్లలు పరీక్షలు రాయాల్సి వస్తుంది. విద్యార్థులు తరగతి గదుల్లో ఉడికిపోతున్నారు. ఫ్యాకల్టీ చెప్పిన పాఠాలను బుర్రకెక్కించుకోలేకపోతున్నారు. కొందరు విద్యార్థులు వడదెబ్బ బారినపడుతున్నారు. అధికారులు అడ్మిషన్లు త్వరగా పూర్తిచేసి, విద్యాసంవత్సరాన్ని ముందుకు జరిపి, మే మాసంలో సెలవులివ్వాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# భక్తిశ్రద్ధలతో వాసవి మాత జయంతి

- పుప్పాలగూడ 'అశోపా' ఆధ్వర్యంలో వేడుకలు
- మణికొండ శివాలయంలో కుంకుమార్చన, అన్నదానం

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 26 ( వార్త వేదిక సూర్య ) :
మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మర్రిచెట్టు సమీపంలో గల శివాలయంలో వాసవి మాత జయంతి ఉత్సవాలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా ) పుప్పాలగూడ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఆర్యవైశ్యులు హాజరై య్యారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారి పటాన్ని భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. అనంతరం గణపతి పూజ, వాసవి మాతకు కుంకుమార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు, అతిథులకు అన్నప్రసాద వితరణ చేశారు. వాసవి మాత జయంతిని రాష్ట్ర అధికారిక పండుగగా గుర్తించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ఆర్యవైశ్య సంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం పట్ల సమాజం అంతా హర్షం వ్యక్తం చేస్తోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో పుప్పాలగూడ అశోపా అధ్యక్షుడు దారం వేణుమాధవ్, కార్యదర్శి దారం భానుచందర్, కోశాధికారి అప్పని యుగంధర్, రాష్ట్ర అధ్యక్షులు మల్లిపెద్ది



శంకర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీధర్, కార్యదర్శి సాయిరాం పాల్గొన్నారు. వారితో పాటు మహిళా విభాగం నాయకురాళ్లు చైతన్య, మహాలక్ష్మి, దేవి ప్రియ, స్నేహ మరియు సభ్యులు శ్రావణ్, ప్రణీత్, నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి 'షాక్'.. బిఆర్ఎస్ లోకి రాహుల్ అప్ప!




### శంషాబాద్ రాజకీయాల్లో పెను సంచలనం
### కార్తీక్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్న నేత
### శంషాబాద్‌లో కమలం ఖాళీ.. బిఆర్ఎస్ దూకుడు ఖాయం: కార్తీక్ రెడ్డి

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్, 26 ( వార్త వేదిక సూర్య ) :
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ రాజకీయాల్లో ఒక్కసారిగా వేడి పెరిగింది. నిన్నటి వరకు బిజెపిలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ నాయకుడు రావుల అప్ప (రాహుల్ అప్ప), ఆ పార్టీకి గుడ్ బై చెప్పి బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కార్తీక్ రెడ్డి సమక్షంలో ఆయన అధికారికంగా పార్టీలో చేరారు. ఈ చేరిక శంషాబాద్ సర్కిల్‌లో రాజకీయ సమీకరణాలను ఒక్కసారిగా మార్చివేసింది. పార్టీలో చేరిన అనంతరం రాహుల్ అప్ప ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. కేవలం ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించే పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనని నమ్మి ఈ నిర్ణయం తీసుకున్నాను. ఇకపై కేవలం కార్యకర్తలా కాదు, ఒక యోధుడిలా పనిచేసి శంషాబాద్ గడ్డపై బిఆర్ఎస్ జెండాను ఎగురవేస్తా అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. రాహుల్ అప్ప వంటి బలమైన నాయకులు బిఆర్ఎస్ వైపు రావడం ప్రజల ఆకాంక్షలకు నిదర్శనమని అన్నారు. ఇది కేవలం ఒక వ్యక్తి చేరిక కాదు, ఇది మారుతున్న రాజకీయ దిశకు సంకేతం. శంషాబాద్‌లో ఇక బిజెపికి స్థానం లేదు. మా దూకుడును ఎవరూ అడ్డుకోలేరు అంటూ ప్రత్యర్థి పార్టీలకు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, పరమేశ్వరి నరేందర్, కోలన్ ప్రదీప్ రెడ్డిలతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. రాహుల్ అప్ప రాకతో బిఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొనగా, నినాదాలతో సభా ప్రాంగణం మారుమోగింది. ఈ పరిణామంతో బిజెపి శిబిరంలో ఆందోళన మొదలైనట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



## స్వీయ జనగణనలో పాల్గొనండి

### అక్షరాస్యులకు కరీంనగర్ కలెక్టర్ చిత్రామిశ్రా పిలుపు

కరీంనగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 26 : ( వార్త వేదిక సూర్య )
దేశంలో మొదటిసారిగా అమల్లోకి తెచ్చిన స్వీయ జనగణనలో అక్షరాస్యులంతా పాల్గొని విజయవంతం చేయాలని కరీంనగర్ కలెక్టర్ చిత్రామిశ్రా పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం కలెక్టరేట్ సమావేశమందిరంలో స్వీయ జనగణన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ విధానంతో ప్రతి కుటుంబం తమ గృహానికి సంబంధించిన వివరాలు స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. సులభంగా, సురక్షితంగా, పారదర్శకంగా చేసుకోవచ్చని, నేటి నుంచి మే 10 వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ కొనసాగుతుందన్నారు. ఈ గణనలో గృహ స్థితి, వసతులు, మతం, షెడ్యూల్ కులాలు, తెగలు, కుటుంబ యజమాని వివరాలు, తాగునీటి వసతి, వంట ఇంధనం లాంటి 34 అంశాలపై సమాచారం సేకరిస్తున్నట్లు వెల్లడించారు. ఈ డేటా దేశ ప్రణాళిక, అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. http://se.census. gov.in bþsÁ¼ýÙýË yîTTuÉÕý నంబర్‌తో లాగిన్ అయి, గృహాన్ని జియో ట్యాగ్ చేసి వివరాలు నమోదు చేయవచ్చన్నారు. నమోదు పూర్తయ్యాక ఎ అక్షరంతో ప్రారంభమయ్యే 11 అంకెల సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఐడీ జనరేట్ అవుతుందని, సుమారు 15 నుంచి 20 నిమిషాల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయవచ్చన్నారు. నమోదు అనంతరం వచ్చే ఐడీని ఎన్యూమరేటర్‌కు చూపిస్తే, అధికారులు వివరాలను ధ్రువీకరిస్తారని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ శాఖలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వైద్య, బ్యాంకు సిబ్బంది, అంగన్‌వాడీ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, తదితరులు ప్రజలను ప్రోత్సహించే బాధ్యతలు చేపట్టారని, గ్రామాల్లో తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడంతోపాటు భద్రపరుచనున్నట్లు చెప్పారు. సమావేశంలో అదనపు కలెక్టర్ డీ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌డీవో కే మహేశ్వర్, సీపీవో, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పుప్పాల్‌గూడలో వైభవంగా వాసవీ మాత జయంతి ఉత్సవాలు





మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 26 ( వార్త వేదిక సూర్య ) :
మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాల్‌గూడ కొండపై ఉన్న శివాలయంలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ మణికొండ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా గత తొమ్మిది రోజులుగా నిర్వహించిన వాసవీ అమ్మవారి పారాయణ కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. భక్తులు నిత్యం అమ్మవారి చరితను పారాయణం చేస్తూ ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ తొమ్మిది రోజులు గడిపారు. జయంతిని పురస్కరించుకుని ఆదివారం ఉదయం 8:30 గంటల నుండి ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య గణపతి పూజ, రుద్ర హోమం, శ్రీ లక్ష్మి కుబేర హోమాలను నిర్వహించారు. అనంతరం వాసవీ అమ్మవారికి విశేష అభిషేకం, కుంకుమార్చనలు జరిపి, లోక కల్యాణార్థం వాసవీ హోమాన్ని పూర్ణాహుతితో ముగించారు. పూజా కార్యక్రమాల అనంతరం అసోసియేషన్ సభ్యులు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వోలం యాదగిరి మాట్లాడుతూ.. అమ్మవారి కృపతో మణికొండ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, మహిళా భక్తులు మరియు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.



# కల్తీకాలం.. జర భద్రం

**తాగే పాల నుంచి తినే ఆహారం వరకు అంతా కల్తీనే..**

**పుట్టగొడుగుల్లా వెలుస్తున్న కల్తీ తయారీ కేంద్రాలు**

**పోలీసుల దాడుల్లో వెలుగు చూస్తున్న ఘటనలు**

**కల్తీ ఆహారంతో అనారోగ్యాల బారిన జనం**

**ధనార్జనే ధ్యేయంగా దందా సాగిస్తున్న కొందరు**

**కల్తీ కేంద్రాల నివారణ కోసం నిఘా పెంచాం**

**శేరిలింగంపల్లి ఎస్‌వోటీ ఇన్‌స్పెక్టర్ అంజిరెడ్డి**

రామచంద్రాపురం, ఏప్రిల్ 26: కల్తీ సామ్రాజ్యం రోజురోజుకు విస్తరిస్తున్నది. తాగే పాల నుంచి తినే ఆహారం వరకు అంతా కల్తీ చేస్తున్నారు. కల్తీ తయారీ కేంద్రాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. కల్తీ తయారీ కేంద్రాల పైన అధికారులు ఎన్ని దాడులు నిర్వహించినా తయారీ కేంద్రం స్థానం మారుతుంది కాని వ్యాపారం ఆగడం లేదు. ధనార్జనే ధ్యేయంగా అక్రమార్కులు ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. తాగే పాల నుంచి తినే ఆహార పదార్థాల వరకు అంతా కల్తీమయం. ఎన్ని ఆరోగ్య చిట్కాలు పాటించినా మనం తినే ఆహార పదార్థాల కల్తీ అవుతుంటే ఏవిధంగా ఆరోగ్యంగా ఉంటామనేది ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. మన తాతలు స్వచ్ఛమైన ఆహారం తీసుకొని తొంభై ఏండ్లు ఆరోగ్యవంతంగా బతికారు.

ఇప్పుడా పరిస్థితి లేదు. పాలు, పెరుగు, నెయ్యి, పన్నీర్, అల్లం, కారం, పసుపు, ధనియాలు, గరంమసాల పొడులతో పాటు బేకరీ ఐటమ్స్, ఐస్‌క్రీమ్స్, మాంసం, గుడ్లు ఇలా ఎన్నో ఆహార పదార్థాలను కల్తీ చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కల్తీ ఆహార పదార్థాల తయారీ కేంద్రాలను అరికట్టే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కల్తీలకు పాల్పడుతూ ప్రజారోగ్యంతో ఆటలాడుతున్న అక్రమార్కులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉంది. కఠిన శిక్షలు పడేలా చేస్తే కల్తీని కంట్రోల్ చేయడానికి ఆస్కారం ఉంటుంది. ఎస్‌వోటీ పోలీసులు కల్తీ పదార్థాల తయారీ కేంద్రాలపైన దాడులు చేసి సంబంధించిన కల్తీ పదార్థాలను సీజ్ చేయడంతో పాటు నిర్వాహకులను అరెస్టు చేస్తున్నారు. కానీ, చట్టంలోని లొసుగులను వాడుకొని తిరిగివచ్చి మళ్లీ వేరేచోట కల్తీ వ్యాపా రం మొదలుపెడుతున్నారు. దీంతో కల్తీలకు అడ్డుకట్ట పడడం లేదు.

పోలీసుల దాడుల్లో వెలుగు చూసిన ఘటనలు..

హైదరాబాద్ పరిధిలో ఇటీవల టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిర్వహించిన దాడుల్లో లభ్యమైన కల్తీ పదార్థాలను చూసి ప్రతి ఒక్కరూ విస్తుపోయారు.

ఇటీవల హైదరాబాద్‌లోని మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ మటన్ దుకాణంలో 3టన్నుల కుల్లిపోయిన మేక మాంసం లభ్యమైంది. రూ. 18లక్షలు విలువ చేసే కల్తీ నెయ్యి, గోషామహల్‌లో కుల్లిన మేక తలలు, కాళ్లు, పచ్చళ్ల కోసం తయారు చేసిన రసాయనాలను అధికారులు పట్టుకున్నారు. వీటికి తోడు

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో శేరిలింగంపల్లి ఎస్‌వోటీ పోలీసులు చిన్నకంజర్లలోని మాతేశ్వరి ఎంటర్‌ప్రైజెస్‌పై దాడులు నిర్వహించి, అక్కడ తయారు చేస్తున్న 3,279కేజీల కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్‌తో పాటు మిషనరీ, తయారీ పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

పటాన్‌చెరు శ్రీనగర్‌కాలనీలో కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రంపై దాడులు నిర్వహించి 530 కేజీల కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్, తయారీ పదార్థాలు, మిషనరీని స్వాధీనం చేసుకున్నారు.

అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటరమణ బేకర్స్‌పైన దాడులు నిర్వహించి ఏమాత్రం క్వాలిటీ లేకుండా తయారు చేసిన బేకరీ ఐటమ్స్, స్వీట్స్ మొత్తం రూ. 2.77లక్షలు విలువ చేసే తినే పదార్థాలు, ముడిసరుకుని సీజ్ చేశారు.

గచ్చిబౌలి, చందానగర్‌లో ఐస్‌క్రీమ్ కేంద్రం, రసూల్ రెస్టారెంట్, కుకింగ్ ఆయిల్ తయారీ కేంద్రాలపైన ఎస్‌వోటీ పోలీసులు దాడులు నిర్వహించి, ఆయా ఘటనలో నిర్వాహకులను అరెస్టు చేశారు. సీజ్ చేసిన

కల్తీ ఆహార పదార్థాలు...

హైదరాబాద్ పరిధిలో ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడుల్లో లభ్యమైన కల్తీ ఆహార పదార్థాల వివరాలు ఇలా ఉన్నాయి..అల్లం, వెల్లుల్లి పేస్ట్ 18టన్నులు, ఛాయ్‌పత్తి 2టన్నులు, చికెన్, మటన్ 17టన్నులు, పెరుగు 2.5 టన్నులు, పన్నీర్ 4.5 టన్నులు, చిప్స్,చాక్లెట్స్ 100 కేజీలు, పచ్చళ్లు 9టన్నులు, నెయ్యి, నూనె, క్రీమ్ 4 టన్నులు, కోవా 5 టన్నులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

మనం మారాలి..

ప్రస్తుతం కల్తీ సామ్రాజ్యం విస్తరిస్తున్న నేపథ్యంలో మనం కూడా మారాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గతంలో వంటకు సంబంధించిన అల్లం, వెల్లుల్లి పేస్ట్, మసాలాలు, కారం, పసుపు, ధనియాలు, మిరియాలు ఇలా అన్ని ఇంట్లోనే తయారు చేసుకునేవాళ్లం. ఇప్పుడు ఉరుకుల పరుగుల జీవితంలో అన్నీ ఇన్‌స్టెంట్‌గా మార్కెట్ నుంచి తెచ్చుకొని వాడుకుంటున్నాము. దీనికి తోడు ఈమధ్య కాలంలో చాలా మంది వంట చేసుకోవడానికి బద్ధకిస్తు బయటి ఫుడ్‌కు ఎక్కువగా అలవాటు పడుతున్నారు. దీంతో మనకు తెలియకుండానే రోగాలను కొని తెచ్చుకుంటున్నాము. మార్కెట్‌లో కొత్త కొత్త పేర్లతో లభించే ఆహార పదార్థాలు మంచివో, కల్తీవో మనకు తెలియవు. వాటినే కొనుగోలు చేస్తు ఆరోగ్యం పాడు చేసుకుంటున్నాం.

కల్తీని అరికట్టేందుకు నిఘా పెంచాం..

కల్తీ ఆహార పదార్థాలు తయారు చేస్తున్న కేంద్రాలపైన ఎస్‌వోటీ దాడులు నిర్వహిస్తున్నది. కల్తీ కేంద్రాలను అరికట్టేందుకు నిఘా పెంచాం.సమాచారం వచ్చిన వెంటనే చర్యలు చేపడుతున్నాం. కల్తీ కేంద్రాలపైన దాడులు నిర్వహించి కల్తీ ఆహార పదార్థాలు, వాటిని తయారు చేసేందుకు వాడే ముడి సరుకులను సీజ్ చేస్తున్నాం. ఇటీవల గచ్చిబౌలి, చందానగర్, పటాన్‌చెరు, అమీన్‌పూర్ ఏరియాలో కల్తీ అల్లం, వెల్లుల్లి, ఐస్‌క్రీమ్స్, వంట నూనె, స్వీట్స్, బేకరి ఐటమ్స్ తయారీ కేంద్రాలపైన దాడులు నిర్వహించి సీజ్ చేశాం. ఎక్కడైనా కల్తీ ఆహార పదార్థాల తయారీ కేంద్రాలు నడుస్తున్నట్లు తెలిస్తే వెంటనే ప్రజలు ఎస్‌వోటీ ఇన్‌స్పెక్టర్ 9490617275 నంబర్‌కు సమాచారం అందించాలి.

# నో స్టాక్..

## ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా తీవ్ర కొరత

## పెట్రోల్, డీజిల్ కోసం జనం పడిగాపులు

## బ్లాక్ మార్కెట్‌లో లీటర్ పెట్రోల్-300, డీజిల్- 280

## మూతపడిన పెట్రోల్ బంకులు

ఖమ్మం: ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా పెట్రోల్ బంకులు మూతపడ్డాయి. ఏ బంకు చూసినా నో స్టాక్ బోర్డులే దర్శనమిస్తున్నాయి. శనివారం సాయంత్రం నుంచి పెట్రోల్, డీజిల్ కోసం జనం బంకుల చుట్టూ పరుగులు పెడుతున్నారు.

అక్కడక్కడ కొద్దిపాటి స్టాక్ ఉన్న బంకుల వద్ద ఆటోలు, కార్లు, బైకుల యజమానులు ఇంధనం కోసం గంటలకొద్దీ వేచిచూస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్లపై ఆధారపడుతున్న రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేసవిలో వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్లకు డిమాండ్ ఉన్నప్పటికీ డీజిల్ లేకపోవడంతో కిరాయికి వెళ్లలేకపోతున్నామని యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్‌పై చేస్తున్న యుద్ధం నేపథ్యంలో క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడంతో దానికి అనుగుణంగా ఆయిల్ కంపెనీలు ధరలను పెంచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా పశ్చిమబంగాల్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, అస్సాం రాష్ట్రాల్లో ఎన్నికల నేపథ్యంలో అక్కడ ఓట్లను రాబట్టుకునేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆయిల్ ధరలను పెంచేందుకు వెనకడుగు వేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

రాష్ట్రాల్లో డిమాండ్లకు తగిన విధంగా ఆయిల్ సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయి. ఆయిల్ బంక్ యజమానులు బ్లాక్ మార్కెట్‌లో విక్రయించుకుని సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు సైతం వెల్లువెత్తుతున్నాయి. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు ముగియడంతో డీలర్లు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**బ్లాక్ మార్కెట్‌లో పెట్రోల్, డీజిల్**

గత రెండురోజులుగా పెట్రోల్, డీజిల్ తీవ్ర కొరత నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన అధికార యంత్రాంగం ప్రేక్షలుడిగి చూస్తున్నది. పెట్రోల్, డీజిల్‌ను బ్లాక్ మార్కెట్‌లో విక్రయించే వ్యాపారులపై సైతం చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నది.

బంక్‌లో ఉండాల్సిన పెట్రోల్, డీజిల్ బ్లాక్‌లో విక్రయించే వ్యాపారుల వద్దకు చేరి అమాంతం ఒక లీటర్ పెట్రోల్ ధర సుమారు 300, డీజిల్ ధర 280కి చేరింది. రోజువారి ఆటో, ఇతర ట్యాక్సీలు నడుపుకుని జీవనం కొనసాగించే సామాన్య ప్రజలపై ప్రభావం తీవ్రంగా పడుతున్నది. పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచలో డీజిల్ కొరత తీవ్రంగా వేధిస్తున్నది. సింగరేణి, నవభారత్, బీపీఎల్ కర్మాగారాలకు వెళ్లే భారీ వాహనాలకు డీజిల్ కొరత ఏర్పడింది.

**సరిపడా సరఫరా లేదు..**

ఆయిల్ సంస్థల స్టాక్ పాయింట్ల వద్ద స్టాక్ ఉన్నప్పటికీ డీలర్లకు సరిపడా సరఫరా చేయడం లేదు. యుద్ధం కారణంగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగాయి. దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచకపోవడంతో ఆయిల్ సంస్థలు తీవ్రంగా నష్టపోతున్నాయి. దీనికితోడు కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన రాయితీలు చెల్లించకపోవడం కూడా ఒక కారణం. ఐదు రాష్ట్రాల ఎన్నికల కారణంగా కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదు.

**-- ఈశ్వరప్రగడ రంగనాథ్, ఆయిల్ బంక్‌ల డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు**





**రెండ్రోజుల్లో సమస్య పరిష్కారం**

పెట్రోల్, డీజిల్ కొరత సమస్య రెండ్రోజుల్లో పరిష్కారమవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా సమస్య కొనసాగుతోంది. ఆయిల్ సంస్థలు రేషనలైజేషన్ చేస్తున్నాయి. పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్‌తోపాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే గూడ్స్ వాహనాలకు తెలంగాణలో డీజిల్ విక్రయించేందుకు ఆంక్షలు విధించారు. తెలంగాణ వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. ఆయిల్ కొరతలేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాం.

**-- చందన్‌కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి, ఖమ్మం**

# పాతికేళ్ల పోరుజెండా

**నేడు బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం**

**నాడు 'జలదృశ్యం'లో ఉద్భవించిన 'జై తెలంగాణ' నినాదం**

**నేడు 'జయహో తెలంగాణ' నినాదంతో దేశానికే ఆదర్శం**

**స్వరాష్ట్ర గొంతుకగా మొదలై.. 'సాధన'తో సంపూర్ణమై..**

**అట్టడుగు నుంచి మొదలుపెట్టి.. అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపి..**

**తెలంగాణ ఉద్యమం నుంచి తెలంగాణ ఉజ్వలం దాకా కీలకపాత్ర**

**విశ్వ యవనికపై తెలంగాణ కీర్తిని ఇనుమడించిన గులాబీ జెండా**

**బీఆర్ఎస్ రజతోత్సవం వేళ నేడు ఉమ్మడి జిల్లాలో గులాబీ పండుగ**

**అధిష్ఠానం పిలుపు మేరకు నేడు గ్రామగ్రామాన జెండావిష్కరణలు**



**ఖమ్మం** : ఆంధ్ర పాలకులకు సంకెళ్ల నుంచి తెలంగాణకు విముక్తి కల్పించేందుకు, స్వరాష్ట్రంలో సగర్వంగా జీవించే హక్కును కల్పించేందుకు, వివక్షను పారదోలేందుకు, తెలంగాణ సమాజాన్ని అభివృద్ధివైపు నడిపించేందుకు ఊపిరిపోసుకున్న గులాబీ జెండా నేటితో 26వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఉద్యమనేత కేసీఆర్ సారథ్యంలో పాతికేళ్లపాటు అగ్నిజ్వాలగా మండిన ఈ పోరుజెండా నేడు రజతోత్సవాలు జరుపుకుంటోంది. రాజకీయ ప్రక్రియ ద్వారానే తెలంగాణ సాధ్యమని నమ్మిన ఉద్యమ నేత కేసీఆర్.. నాటి తెలంగాణ మేధావులైన కొండా లక్ష్మణ్‌బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్ సమక్షంలో గులాబీజెండా రూపకల్పన చేశారు. హైదరాబాద్‌లోని కొండా లక్ష్మణ్‌బాపూజీ నివాసమైన జలదృశ్యంలో 2001 ఏప్రిల్ 27న గులాబీ జెండాతో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)ను స్థాపించారు.



గులాబీరంగులో తెలంగాణ పటం ఉన్న జెండాను రూపొందించిన కేసీఆర్.. దానిని భుజాన వేసుకున్నారు. పట్టుమని పిడికెడు మంది కూడా లేని టీఆర్ఎస్ (ఇప్పుడు బీఆర్ఎస్) పార్టీని ఇప్పుడు తెలంగాణలోనే అతిపెద్ద పార్టీగా నిలిపారు. ఎంతో వివక్షను, ఎన్నో అణిచివేతలు, మరెన్నో అవమానాలను ఎదుర్కొన్నారు. తెలంగాణ సమాజాన్ని ఏకం చేశారు. ఢిల్లీ పీఠాన్ని కదిలించారు. తెలంగాణను సాధించారు. ఆ తరువాత కూడా అదే గులాబీ జెండాతో పదేళ్ల స్వర్ణయుగ పాలనతో ఉద్యమ తెలంగాణను ఉజ్వల తెలంగాణగా తీర్చిదిద్దారు. విశ్వ యవనికపై తెలంగాణ రాష్ట్ర కీర్తిని ఇనుమడింపజేశారు. తెలంగాణకు దశ, దిశగా గులాబీజెండాను నిలిపారు. ఇంతటి ఘనత సాధించిన బీఆర్ఎస్ ఆవిర్భవించి పాతికేళ్ల కాలం పూర్తయినందున పార్టీ శ్రేణులన్నీ ఊరూవాడా సంబురాలు జరుపుకుంటున్నాయి.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఉద్యమనేత కేసీఆర్ చేతుల్లో ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ తన జీవనగమనంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంది. తెలంగాణ సమాజాన్ని మేల్కొలిపింది. ఉద్యమ తీవ్రతను, స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటిచెప్పింది. 14 ఏళ్లపాటు సుదీర్ఘపోరాటం చేసింది. ఆంధ్ర పాలకుల కుట్రలను చీల్చిచెండాడింది. ఢిల్లీ పెద్దల పీఠాలు కదిలించింది. గత్యంతరం లేని పరిస్థితి కల్పించింది. 2014 జూన్ 2న స్వేచ్ఛాయుత తెలంగాణకు ఆయువు పోసింది. అటు పిమ్మట కూడా పాలకపక్షమై నిలిచింది. అభివృద్ధిలో తెలంగాణను పదేళ్లపాటు అన్నింగా అగ్రభాగాన నిలిపింది. గడిచిన రెండున్నరేళ్లుగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విధ్వంస పాలనను చీల్చిచెండాడుతోంది. ప్రజల పక్షాన పోరాడుతోంది.

తమ స్వేచ్ఛావాయువుల తెలంగాణ తమకే కావాలని, పరాయి పాలన తమకు వద్దేవద్దని పిడికిలి బిగించి నినదించించి ఉద్యమనేత కేసీఆర్ సారథ్యంలోని గులాబీ జెండా. అలా పాతికేళ్లనాడు 'జై తెలంగాణ' నినాదంతో మొదలైన బీఆర్ఎస్ ప్రస్థానం 14 ఏళ్లపాటు అప్రతిహతంగా కొనసాగింది. స్వరాష్ట్ర కాంక్షను నెరవేర్చుకొని సొంత గడ్డ అభివృద్ధికి పగ్గాలు చేపట్టిన బీఆర్ఎస్.. అందులోనూ అగ్రగామిగా నిలిపింది. యావత్ దేశంలోనే అభివృద్ధి, సంక్షేమంలో మొదటి స్థానాన్ని పొందింది. 'జయహో తెలంగాణ' నినాదంతో దేశానికే ఆదర్శంగా నిలిచింది.

స్వరాష్ట్ర గొంతుకగా మొదలైన బీఆర్ఎస్ జెండా.. తెలంగాణ సాధనతో సంపూర్ణతను సాధించింది. 'జై తెలంగాణ' అంటూ నినదించేందుకే భయపడిన రోజుల్లో అట్టడుగు నుంచి మొదలుపెట్టిన ఉద్యమస్వరం.. గులాబీ జెండా సాక్షిగా దిక్కులు పిక్కటిల్లేలా వినిపించింది. పాలనాదక్షతతో స్వరాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపింది. తెలంగాణ ఉద్యమ ప్రభావమే లేదనుకొని ఆనాడు కేసీఆర్‌ను అరెస్టు చేసి ఖమ్మం తీసుకొచ్చిన నాటి ఉమ్మడి పాలకులకు ఇక్కడ దద్దరిల్లిన 'జై తెలంగాణ' నినాదాలు భయాన్ని కలిగించాయి. తెలంగాణ సిద్ధించిన తరువాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్.. ఇదే గడ్డపై అభివృద్ధి, సంక్షేమానికి అగ్రతాంబూలం వేశారు. అదే స్ఫూర్తితో నేడు ప్రతిపక్షంలోనూ గులాబీజెండా ఉవ్వెత్తున పోరాడుతోంది.

గులాబీ జెండా పట్టుకుంటే ఏవగింపుగా చూశారు..

కేసీఆర్ నాయకత్వంలో తొలి రోజుల్లో గులాబీ జెండా ఎత్తుకుంటే ఏవగింపుగా చూశారు. ఎగతాళి చేశారు. ఎన్నో ఆటుపోట్లను, అవమానాలను ఎదుర్కొని బీఆర్ఎస్ జెండాను భుజాన పెట్టుకొని కేసీఆర్ వెంట నడిచాం. తెలంగాణను సాధించాం. అభివృద్ధి, సంక్షేమంలో ముందువరుసలో నిలిపాం. ఇప్పటికీ ప్రజల ఆదరణ చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది.

–బొమ్మెర రామ్మూర్తి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు

ఎన్నోసార్లు లాఠీ దెబ్బలు తిన్నాం..

ఉద్యమంలో కేసీఆర్ తో కలిసి పనిచేయడం గొప్ప అనుభూతి. పార్టీని స్థాపించిన తొలి రోజుల్లో ఖమ్మంలో గులాబీ జెండా మోసేవాళ్లు ఎవరూ లేరు. కొద్దిమంది మిత్రులం కలిసి బీఆర్ఎస్‌లో చేరాం. ఉద్యమంలో అనేకసార్లు లాఠీ దెబ్బలు తిన్నాం. జైలుకు వెళ్లాం. తెలంగాణ సాధించాం. ఇప్పుడు స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నాం. అభివృద్ధి ఫలాలు ఆస్వాదిస్తున్నాం.

–గుండ్లపల్లి శేషగిరిరావు, బీఆర్ఎస్ నాయకుడు

గులాబీ జెండాను విడిచి పెట్టం..

ఖమ్మంలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న క్రమంలో ఖమ్మం జిల్లాలో పలువురు ఆంధ్రా ప్రాంతం నుంచి ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా గెలుస్తూ ఇక్కడి వారి రాజకీయ అవకాశాలను తీవ్రంగా దెబ్బతీస్తున్న విధానాన్ని గమనించాను. ఆ వెంటనే గులాబీ జెండాను భుజానికి ఎత్తుకున్నాం. వివక్షను చెండాడి స్వరాష్ట్రాన్ని సాధించాం. అభివృద్ధిని ప్రజలకు అందించాం.

–ఉప్పల వెంకటరమణ, బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు

బతికున్నంత వరకు కేసీఆర్‌తోనే ప్రయాణం..

ఒక్కడిగానే తొలి అడుగు వేసిన కేసీఆర్.. 'జై తెలంగాణ' నినాదంతో సబ్బండ వర్గాలను ఏకం చేశారు. పట్టు విడువకుండా ఢిల్లీ పెద్దల మెడలు వంచి స్వరాష్ట్ర కలను సాకారం చేశారు. అయితే, కేసీఆర్ పిలుపు మేరకు ఖమ్మంలో ఎవ్వరు సహకరించకపోయినప్పటికీ పిడికెడు మందిగా ఉన్న మేమే గులాబీ జెండాను భుజానికి ఎత్తుకున్నాం. నిర్బంధాలను ఎదుర్కొని తెలంగాణను సాధించాం. బతికున్నంతకాలం కేసీఆర్‌తోనే ప్రయాణం.

-- దోకుపర్తి సుబ్బారావు, బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు

కేసీఆర్ అడుగు జాడల్లో నడుస్తున్నాం

తెలంగాణ కోసం కేసీఆర్ సారథ్యంలో ఏర్పాటైన పార్టీ బీఆర్ఎస్. ఖమ్మంలో తెలంగాణవాదం ఉన్నప్పటికీ ఆంధ్రా ఆధిపత్యం వల్ల తొలినాళ్లలో పార్టీ నిర్మాణం కష్టతరమైంది. గులాబీ జెండాలు పట్టుకుని బయలుదేరితే అవహేళన చేశారు. కానీ, అనుకున్న లక్ష్యాన్ని సాధించి స్వరాష్ట్ర కలను సాకారం చేశాం. ఎల్లవేళలా కేసీఆర్ అడుగు జాడల్లో నడుస్తున్నాం.

–లింగనబోయిన సతీశ్, ఉద్యమకారుడు

# నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం



**మోత్కూరు (అడ్డగూడూరు ), ఏప్రిల్ 26 (వార్త వేదిక సూర్య) :** నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. ఆదివారం అడ్డగూడూరు మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన ఈదుల మల్లమ్, రాములు కూరెళ్ల ధనలక్ష్మి ,సంపత్ .ఇందిరమ్మ గృహ ప్రవేశాలలో.ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బారాస ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు రాష్ట్రంలో ఎక్కడ నిర్మాణం చేపట్టలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లలోనే నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టింధని తెలిపారు. పేదలను అన్ని విధాలుగా సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఏనూతల ఉపేంద్ర నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మన గోటి జోజీ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, వెల్దేవి (డి )రాపాక సర్పంచులు రాచకొండ రమేష్, ఎం శ్రీకాంత్, స్థానిక నాయకులు బొమ్మగాని లక్ష్మయ్య ,వల్లంబట్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా ప్రతీక్ జైన్



**సంగారెడ్డి, ఏప్రిల్ 26 (వార్తా వేదిక సూర్య) :** సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా ప్రతీక్ జైన్, ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన జిల్లా అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని, ప్రజలకు పారదర్శకంగా సేవలు అందిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాధురి, కలెక్టరేట్ సిబ్బంది నూతన కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# గౌడ జన హక్కుల పోరాట సమితి యాదాద్రి జిల్లా అధ్యక్షుడు తీగల రంగన్న కి ఆహ్వాన పెళ్లి పత్రిక



**గుండాల ,ఏప్రిల్ 26 (వార్తవేదిక సూర్య ) :** సుద్దాల గ్రామం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ దంతూరి మల్లయ్య గౌడ్ పెద్ద కుమారుని వివాహ వేడుక సందర్భంగా,గౌడ జన హక్కుల పోరాట సమితి యాదాద్రి జిల్లా అధ్యక్షుడు తీగల రంగన్న కి,రామరం మాజీ సర్పంచ్ భిక్షపతి గౌడ్,తెలంగాణ రాష్ట్ర యూత్ నాయకులు బిసు దయకర్ గౌడ్ హైదరాబాద్ బొడుప్పల్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వాన పత్రిక రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జై గౌడ్ ఉద్యమ నాయకులు దంతురి శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. విహవా కార్యక్రమం ఏప్రెల్ 29న నిర్వహించబడనున్న పెళ్లి వేడుకకు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు పెద్దఎత్తున హాజరై ఆశీర్వదించాలని కోరుతూ,జై గౌడ్ ఉద్యమ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ దంతురి శ్రీనివాస్ గౌడ్ ఉద్యమ నాయకులు ఆహ్వానం అందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సమాజ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకులు ఈ శుభకార్యానికి విచ్చేసి నూతన దంపతులను ఆశీర్వదించలని కోరారు.

# సంగారెడ్డిలో తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి





**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 26, (వార్త వేదిక సూర్య) :** సంగారెడ్డి పట్టణంలో వాసవి మహా సంస్థాన్ చైర్మన్ తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ప్రభుత్వ అతిథి గృహం వద్ద జెండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు. ప్రభుత్వ అతిథి గృహం నుంచి కొత్త బస్టాండ్ కలెక్టరేట్ మీదుగా పాత బస్టాండ్ నుంచి వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు బైక్ ర్యాలీ కొనసాగింది. జై వాసవి జై జై వాసవి.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు, లలిత సహస్ర పారాయణం చదివారు. అనంతరం అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమాన్ని జరిపించారు.

### కలెక్టరేట్ లో వాసవి జయంతి

రాష్ట్ర ప్రభుత్వం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని అధికారికంగా ప్రకటించడంతో కలెక్టర్ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు. వాసవి మాత చిత్రపటానికి



పూలమాలవేసి ప్రత్యేక పూజలు చేశారు. కలెక్టర్ కార్యాలయం సూపరింటెండ్ విజయలక్ష్మి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పూర్ణచందర్, కార్యదర్శి నామా భాస్కర్, వాసవి మహా సంస్థాన్ కోశాధికారి జూలకంటి మల్లేశం, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పుల్లూరి ప్రకాష్, చందా శ్రీధర్ ఇరుకుల ప్రదీప్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మ్యాడం రాధా కిషన్, జూలకంటి బుచ్చిలింగం పాల్గొన్నారు.



# మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి!

**- కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలి**

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపు**

**మోటకొండూరు, ఏప్రిల్ 26(వార్త వేధిక సూర్య):** మే 1న జరగనున్న ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా నిర్వహించే మేడే వారోత్సవాలను అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో గోసంగి పరమేశ్వర్ అధ్యక్షతన జరిగిన సిఐటియు ముఖ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.అమెరికాలోని చికాగో నగరంలో 18 గంటల పని విధానానికి, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి 8 గంటల పని విధానాన్ని సాధించుకున్న రోజే మేడే అని ఆయన గుర్తు చేశారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలు, పట్టణాల్లో భారీ ర్యాలీలు, సభలు నిర్వహించాలని శ్రేణులకు సూచించారు.కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తూ, హక్కులను కాలరాస్తోందని చంద్రారెడ్డి మండిపడ్డారు. యూనియన్లు పెట్టుకునే హక్కు లేకుండా చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని చెప్పి మాట తప్పిందని విమర్శించారు. 51 జీవోను సవరించి కనీస వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా, ప్రస్తుతం పెరిగిన జనాభాకు అనుగుణంగా గ్రామ పంచాయతీలలో కొత్త కార్మికులను నియమించాలని, అందరికీ కనీస వేతన చట్టం అమలు చేయాలని కోరారు.ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు బోగారం వీరస్వామి, మంగళపల్లి చంద్రకళ, బొట్ల మైసయ్య, బుట్ట లక్ష్మీనరసింహ, కొంపెల్లి ఎల్లమ్మ, మామిడికాయల సోమమ్మ,



దురుసుగాని పెళ్లి లక్ష్మీనరసింహ, బోలికొండ సత్తయ్య, వెంకటయ్య, దయాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సుద్దాలలో ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి ఉత్సవాల

**గుండాల ఏప్రెల్ 26 ,(వార్తవేదిక సూర్య) :** ఆదివారం గుండాల మండలం సుద్దాల గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం ముందు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి మరియు సుద్దాల ఉ పసర్పంచ్ కాసం నాగేష్ గుప్తా పాల్గొని, వాసవి మాత గురించి మాట్లాడుతూ నీతి నిజాయితీ, అహింస, భక్తి భావంతో ఉండాలని, మరియు స్నేహభావతం తో కలిగి ఉండాలని శ్రీ వాసవి మాత యొక్క ఉద్దేశం అని కొనియాడినారు, ఈ కార్యక్రమంలో సుద్దాల గ్రామ సర్పంచ్ గడ్డమీది మహోదయగౌడ్ స్వామి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గడ్డమీద పండరి , ఆర్యవైశ్య సంఘం నాయకులు కొత్తపెల్లి కృష్ణమూర్తి, కాసం లక్ష్మీనారాయణ , కాసం సత్తయ్య గారు, కాసం శ్రీను , కందుకూరి సత్తయ్య , ఆర్యవైశ్య గుండాల మండలం నాయకురాలు కాసం శోభారాణి, మరియు సుద్దాల గ్రామ పెద్దలు ఎగమాటి జగన్మోహన్ రెడ్డి, బత్తిని ఐలయ్య, గుర్రం ప్రభాకర్ తేజ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు,



యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 331
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
సోమవారం,
ఏప్రిల్ 27, 2026

# నేడు బారాస ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



**మోత్కూరు, ఏప్రిల్ 26 (వార్తా వేదిక సూర్య):** భారత రాష్ట్ర సమితి 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 27న మండలంలోని అన్ని గ్రామాలలో బారాస జెండా ఆవిష్కరణ చేపట్టాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ గులాబీ పార్టీ శ్రేణులను కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీ ఏర్పడి 25 సంవత్సరాలలో స్వరాష్ట్రం కోసం అనేక ఉద్యమాలు చేపట్టిందని.. 13 ఏళ్లలోనే రాష్ట్రం సాధించినట్లు తెలిపారు.

# మాన్ కీ బాత్ వీక్షించిన భాజపా నాయకులు



**మోత్కూరు, ఏప్రిల్ 26 (వార్తా వేదిక సూర్య):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహిస్తున్న మాన్ కీ బాత్ ను మండలంలోని పాలడుగు గ్రామంలో 24వ బూత్ లో ఆదివారం మండల బాజపా నాయకులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో బాజపా మండల అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్, మండల నాయకులు గణేష్, వెంకన్న ,మహేష్, మత్స్యగిరి, శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచు పెళ్లికి ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత పెళ్లి కానుక



**వలిగొండ, ఏప్రిల్ 26( వార్తా వేదిక సూర్య) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన దుబ్బ లక్ష్మీబాయి ,అంజయ్య కుమార్తె ప్రియాంక వివాహం ఆదివారం ఎంఎంఎస్ ఫంక్షన్ హాల్ లో జరగగా ఆ వివాహ వేడుకకు ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి 10000/-రూపాయలు ఆడపడుచు కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు గ్రామ యువత పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని మార్చాలనే బీజేపి కుట్రలను వ్యతిరేకించండి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు. మాటూరి బాలరాజు**

**మోత్కూరు, ఏప్రిల్ 26 (వార్తా వేదిక సూర్య ):** మతాలమధ్య చిచ్చుపెట్టి, దేశంలో అలజడులకు కారణమై భారత రాజ్యాంగాన్ని మార్చి, హిందూ రాష్ట్ర స్థాపన లక్ష్యంగా మనువాదాన్ని ముందుకు తెస్తున్న బీజేపీ ప్రభుత్వ కుట్రలను లౌకికవాదులు ప్రజాస్వామ్య వాదులు, ప్రజలు వ్యతిరేకించాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు పిలుపునిచ్చారు. ఆదివారం మోత్కూరు మండల కేంద్రంలోని సిపిఎం మండల కార్యాలయంలో "భారత రాజ్యాంగం - మనువాదం - సవాళ్లులి అనే అంశం పై మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అధ్యక్షతన సెమినార్ జరిగింది. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న పేదరికం, పెరిగిన ధరలు, ఆర్థిక ఇబ్బందులు నిరుద్యోగం వంటి సమస్యల నుండి ప్రజల దృష్టి మల్లించేందుకే సంస్కరణల ముసుగులో లౌకికవాదం సమానత్వంపై దాడిచేస్తూ, మతపరమైన ఉద్రిక్తతల్ని రెచ్చగొట్టడానికి బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నిందని, ఆరోపించారు. కుల,మత సంస్థలకు సమానత్వం, న్యాయన్ని నిర్ధారించటం ద్వారా భారతదేశ లౌకిక విలువలను నిలబెట్ట గలదని అన్నారు. దేశంలో ఏ మతమైన తమ అధ్యాత్మిక వ్యవహారాలను తాము సొంతంగా నిర్వహించుకునే హక్కును రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ద్వారా ఇచ్చిందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన



వక్ఫ్ సవరణ కొత్త చట్టం, ఒక మత వ్యవహారాలలో ఇతర మతస్థులు కల్పించుకోవడం అనేది భారత రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని, అన్నారు. దేశ లౌకిక ప్రజాస్వామ్య రాజ్యాంగ పునాదుల పరిరక్షణకు, దేశ ప్రజలు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల్ల రమేష్, కూరపాటి రాములు,రాగిబావి ఉపసర్పంచ్ పానుగుల్ల లక్ష్మి, మెతుకు అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి

**మోత్కూరు, ఏప్రిల్ 26 (వార్త వేదిక సూర్య);** పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్ మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టి సూర్యనారాయణ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మోత్కూరు లోని శ్రీ సంతోష్ డిగ్రీ కళాశాల ఆవరణంలో మాత్మ గాంధీ యూనివర్సిటీ అసోసియేషన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ. ఈ స్కాలర్ షిప్ లు సకాలంలో విడుదల కాకపోవడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అనంతరం ఎం జి యు యూనివర్సిటీ అధ్యక్షులు టి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలల సమగ్ర అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యం గౌడ్ మాట్లాడుతూ స్కాలర్ షిప్ , ఫీజు రీయంబర్స్ మెంట్ సకాలంలో రాకపోవడం వల్ల డిగ్రీ ,పీజీ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోశాధికారి ఎస్ హన్మంత్ మాట్లాడుతూ కళాశాల ఆర్థిక విషయాలను భవిష్యత్ లో ప్రవేట్ కళాశాలలో ఉనికి లేకుండా పోతుందని, మనోధైర్యం కోల్పోకుండా కాశాలల ఉనికిని కాపాడుకునేందుకు విద్యార్థులను మేధావులుగా తయారుచేసి ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్లు డాక్టర్ నర్సింహ్మా రెడ్డి, బి.శంకర్, మల్లేష్ యాదవ్ ,మహేందర్ రెడ్డి, నవీన్, నాగయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




# నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సామేల్



**మోత్కూరు , ఏప్రిల్ 26 (వార్త వేదిక సూర్య):** తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ వ్యక్తిగత డ్రైవర్ గా పనిచేస్తున్న బూడిద ఈశ్వర్ వివాహ వేడుకలు ఆదివారం మోత్కూరు లోని ఎల్ ఎన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈవివాహ వేడుకల్లో ఎమ్మెల్యే సామేల్ పాల్గొని నూతన దంపతులు ఈశ్వర్, శ్రావణి లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య,.కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య,మాజీ సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ నాయకులు బద్దం నాగార్జున రెడ్డి,ఎడ్ల శ్రీనివాస్,మైనారిటీ సెల్ నాయకులు ఎం డి జావేద్ తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**